# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

మూడవ పాఠము

## దైవికమైన ఒడంబడికలు

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీలలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక

ఉపోద్ఘాతము ........ 1
రాజ్యము మరియు ఒడంబడికలు ........ 2
పురావస్తు శాస్త్ర ఆవిష్కరణలు ........ 2
బైబిలు సంబంధమైన పరిజ్ఞానములు ........ 5
నిబంధనల చరిత్ర ........ 8
సార్వత్రిక నిబంధనలు ........ 9
ఆదాము ........ 9
నోవహు ........ 10
జాతీయ నిబంధనలు ........ 12
అబ్రాహాము ........ 12
మోషే ........ 13
దావీదు ........ 14
క్రొత్త ఒడంబడిక ........ 15
నిబంధనల పరిణామశీలములు ........ 17
సార్వత్రిక నిబంధనలు ........ 18
ఆదాము ........ 19
నోవహు ........ 20
జాతీయ నిబంధనలు ........ 21
అబ్రాహాము ........ 21
మోషే ........ 23
దావీదు ........ 24
క్రొత్త ఒడంబడిక ........ 25
నిబంధనల ప్రజలు ........ 28
మానవజాతిలోని విభాగములు ........ 28
నిబంధనల లోపల ........ 29
కలుపుకొనబడిన మరియు మినహాయింపబడిన ........ 31
పరిణామశీలకముల అన్వయము ........ 32
అవిశ్వాసులు మినహాయింపబడుట ........ 33
అవిశ్వాసులు కలుపుకొనబడుట ........ 34
విశ్వాసులు కలుపుకొనబడుట ........ 36
ముగింపు ........ 39

# రాజ్యము, నిబంధనలు మరియు పాత నిబంధన యొక్క ప్రామాణిక గ్రంథము

మూడవ పాఠము

దైవికమైన ఒడంబడికలు

## ఉపోద్ఘాతము

నీవే ఒక రాజువైనట్లయితే, నీవే ఒక సమగ్రమైన సామ్రాట్టువైనట్లయితే, నీ రాజ్యాన్ని నీవు ఎలా ఏలుతావు? నీ ఏలుబడి ఎదుగుదలను మరియు ఎదుగుదలకు ఎదురయ్యే ఎదురుదెబ్బలను ఎలా ఎదుర్కొంటావు? నీ సామ్రాజ్యానికి వెలుపల నున్న నీ శత్రువులతోను స్నేహితులతోను ఎలా వ్యవహరిస్తావు మరియు నీ రాజ్యము లోపల నుండి రాజవిద్రోహులతోను మరియు నమ్మకమైన దాసులతోను ఎలా వ్యవహరిస్తావు?

ఇవి పాత నిబంధనను అధ్యయనము చేయుచున్న మనము, మనలను మనము అడుగుకోడానికి మంచి ప్రశ్నలు. ఎంతైనా, పాత నిబంధన దేవునిని తన రాజ్యమును నిర్మిస్తూ భూదిగంతముల వరకు దానిని విస్తరింపజేయుచున్న దివ్యమైన రాజుగా మనముందుంచుతున్నది. ఆయన రాజ్యము పురోగమనములు మరియు తిరోగమనములను గూర్చిన సుదీర్ఘ చరిత్ర గలదైయున్నది. దేవుని రాజ్యమునకు వెలుపల శత్రువులుండిరి మరియు మిత్రులు కూడా ఉండిరి, మరియు దేవుని రాజ్యము లోపల రాజద్రోహులుండిరి మరియు నమ్మకమైన దాసులు సహితం ఉన్నారు. కాబట్టి, దేవుడు తన రాజ్యాన్ని ఎలా పరిపాలించాలని తీర్మానించుకున్నాడు? ఆయన రాజ్యములోని కార్యకలాపములన్నిటిని ఆయన ఎలా క్రమబద్ధం చేస్తుంటాడు? దీనికి బైబిలిచ్చు సమాధానమేమనగా — దేవుడు తన రాజ్యాన్ని ఒడంబడికల ద్వారా నడిపించాడు.

రాజ్యము, ఒడంబడికలు మరియు పాత నిబంధన ప్రామాణిక గ్రంథమును గూర్చిన వరుస క్రమములో ఇది మూడవ పాఠము. పాత నిబంధనను గూర్చిన ఈ అవలోకనములో పాత నిబంధన దేవుని రాజ్యమును అనగా, దేవుడు ఒడంబడికల ద్వారా నిర్వహించిన రాజ్యమును గూర్చిన పుస్తకమైయున్నదనియు, ఈ ఒడంబడికలు దేవుని ప్రజలకు వివరింపబడి పాత నిబంధన పుస్తకములలో లేక "ప్రామాణిక గ్రంథములో" వారికి అన్వయింపబడినవనే విషయాన్ని మనము తెలుసుకొంటాము.

మేము ఈ పాఠమునకు "దివ్యమైన ఒడంబడికలు" అనే పేరు పెట్టాము ఎందుకనగా దేవుడు తన రాజ్యపాలన పద్ధతిని ఆయన పాత నిబంధన చరిత్రలో వ్యవస్థాపించిన ఒడంబడికల వరుస క్రమము చొప్పున నిర్వహించిన విధానాన్ని మనము అన్వేషిస్తాము. ఈ ఒడంబడికల పరిధులను మనము అవగాహనము చేసుకొనుకొలది, దివ్యమైన ఈ ఒడంబడికలు పాత నిబంధనలో దేవుని ప్రజల జీవితాలకు మార్గనిర్దేశకమిచ్చిన తీరును మనము మరి ఎక్కువ స్పష్టంగా తెలుసుకుంటాము, అంతమాత్రమేగాక, అవి ఈనాడు సహితం మన జీవితాలకు ఎలా చక్కని మార్గనిర్దేశకమియ్యగలవో కూడా సుస్పష్టంగా తెలుసుకొంటాము.

దివ్యమైన ఒడంబడికలు గూర్చి మనము చేయుచున్న అన్వేషణ నాలుగు భాగాలుగా విభజింపబడి యున్నది. మొదటిది, దేవుని రాజ్యమునకును ఆయన ఒడంబడికలకును మధ్య గల



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మౌలిక సంబంధమును గూర్చిన ఆచూకీని పరిశీలిస్తాము. రెండవది, పాత నిబంధనలో చోటుచేసుకొనిన ఈ ఒడంబడికల చారిత్రాత్మక పురోగమనములను పరిశీలిస్తాము. మూడవది, దేవునితో కూడా నున్న ఒడంబడికలోని జీవిత చైతన్యవంతములను మనము పరీక్షిస్తాము. మరియు నాలుగవది, దైవసంబంధమైన ఒడంబడికల యొక్క ప్రజలను గూర్చి మనము అన్వేషిస్తాము. మొదటిగా, దేవుని రాజ్యమునకు ఆయన ఒడంబడికలకును మధ్య గల సంబంధమును చూద్దాము.

## రాజ్యము మరియు ఒడంబడికలు

ఇంతకు మునుపటి పాఠంలో, పాత నిబంధన మొత్తం దేవుని రాజ్యము పరలోకమందువలె, భూమి మీదకు వచ్చుటను గూర్చిన ప్రధానాంశముతో ఏకీకరణము చేయబడియున్నదనే వాస్తవమును గూర్చి మనము నేర్చుకొన్నాము. ఈ పాఠంలో, “ఒడంబడిక” గూర్చిన భావన పాత నిబంధన విశ్వాసమును గూర్చిన ప్రధానాంశమునకు కూడా చాలా దగ్గరగా ఉన్నదనే విషయాన్ని మనము తెలుసుకొంటాము. ఒడంబడికల గూర్చిన ప్రాముఖ్యత పాత నిబంధనలో అనకే విధాలుగా విదితమైయున్నది, అందులో “ఒడంబడిక” అని సర్వసాధారణంగా అనువదింపబడిన పదము, హెబ్రీ భాషలో berît (בְּרִית), దాదాపు 287 సార్లు కనబడుతున్నదనే వాస్తవమొకటి. దేవుని రాజ్యమును గూర్చిన ఈ పుస్తకంలోని “ఒడంబడిక” అనే మాట యొక్క ప్రాధాన్యత ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవదీయుచున్నది: దైవసంబంధమైన ఒడంబడికలు దేవుని రాజ్యముతో ఎలా సంబంధంగలవై యుండినవి? అత్యంత ప్రధానమైనవైయున్న, బైబిలు సంబంధమైన ఈ రెండు భావనల మధ్య గల సంబంధమేమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానాలియ్యడానికి మనము రెండు విషయాలను చూద్దాము. మొదటిది, బైబిలు సంబంధమైన ఒడంబడికల ప్రాథమిక స్వభావమును అర్థంచేసుకోడానికి తోడ్పడు నేపథ్యమును సమకూర్చు కొన్ని ఇటీవలి పురావస్తు శాస్త్ర సంబంధమైన ఆవిష్కరణములను మనము ప్రవేశపెట్టుదాము. మరియు రెండవదిగా, దేవుని రాజ్యము మరియు ఆయన ఒడంబడికలకు మధ్య గల బైబిలు సంబంధమైన అనుబంధములను తెలుసుకొనుటకు మనకు అవసరమయ్యే నిశితమైన అవగాహనను ఈ ఆవిష్కరణలు ఎలా ఇస్తాయో మనము చూస్తాము. బైబిలు సంబంధమైన ఒడంబడికలను గూర్చిన మన అధ్యయనముతో పొందికగలవైయున్న కొన్ని ఇటీవలి పురావస్తు శాస్త్ర సంబంధమైన ఆవిష్కరణలను వర్ణించడంతో మొదలుపెట్టుదాము.

### పురావస్తు శాస్త్ర ఆవిష్కరణలు

అది చిన్న పిల్లలకు చెప్పబడే ఊహాలోక ఉపాఖ్యాన కథ కాదనేది పాత నిబంధనను గూర్చి అత్యంత గమనార్హమైన విషయాలలో ఒకటైయున్నది. పాత నిబంధనలో వర్ణింపబడి యున్నవని మనము కనుగొనే సంఘటనలు వాస్తవానికి ప్రాచీన పశ్చిమ ఆసియా ప్రపంచములో ఆ నాటి ఆ యా స్థలాలలోను, కాలంలోను చోటుచేసుకున్నాయి. ఇటీవలి పురావస్తు శాస్త్రం ద్వారా ఆ ప్రాచీన బైబిలు ప్రపంచమును

గూర్చి మరి ఎక్కువగా తెలుసుకొనగల ప్రత్యేకార్హత మనకు ప్రాప్తించుచున్న వాస్తవము పాత నిబంధనను ఈ రోజులలో అధ్యయనము చేయు సందర్భములో అత్యంత ఉత్తేజమును కలిగించు విషయాలలో ఒకటైయున్నది. గత కాలంలోని క్రైస్తవులకు తెలిసియుండిన దాని కంటె ఎంతో ఎక్కువగా మనము తెలుసుకొంటున్నాము, తత్ఫలితంగా, పాత నిబంధన నేపథ్యమును గూర్చిన అవగాహన ద్వారా దానిని గూర్చి మన అవగాహన పెంపొందింపబడుతున్నదనే విషయాన్ని మనము తరచుగా కనుగొంటున్నాము. పాత నిబంధనలోని ఒడంబడికలను అర్థం చేసుకొనునప్పుడు ఇది నిశ్చయంగా నిజమే అవుతున్నది. గత శతాబ్దంలో, బైబిలు సంబంధమైన ఒడంబడికల స్వభావమును గూర్చి అనేక నిశిత దృష్టికోణములను మనకు తెలియజెప్పిన ప్రాచీన ఇశ్రాయేలుకు సంబంధించిన సంస్కరణలను గూర్చి అనేక ఆవిష్కరణలు చేయబడినవి.

మనము ఒడంబడికలను మరి ఎక్కువ క్షుణ్ణంగా అర్థం చేసుకోడానికి అనేక వేర్వేరు ప్రాచీన రచనలు మనకు సహాయం చేస్తాయి, కాని మన గ్రహింపు నిమిత్తము, "సుజెరైన్-వస్సల్ ట్రీటిస్," అనగా సామ్రాజ్యాధినేతలు మరియు కప్పం చెల్లించుచుండిన సామంతరాజుల మధ్య చేసికొనబడిన ఒప్పందాలు, అనే పేరుతో ప్రసిద్ధిగాంచిన రచనల సముదాయము అట్టి అతిముఖ్యమైన ఆవిష్కరణములలో ఒకటైయున్నది. ఈ సాంకేతిక పదసమూహము మిమ్మల్ని తబ్బిబ్బుచేయనీయకండి. "సుజెరైన్" అనే పదము, సీజర్ అనే ల్యాటిన్ పదము, జార్ అనే రష్యన్ పదము, లేక కైసర్ అనే జర్మనీ పదము యొక్క అదే మూలము నుండి ఉత్పత్తియగుచున్నది. "సామ్రాజ్యాధినేత" అనేది దీని సామాన్య అర్థం. సహజంగానే, "సామంత రాజు" అనే పదము, "దాసుడు" అని అర్థమిస్తుంది, లేదా ఈ సందర్భములో "సామ్రాజ్యాధినేత యొక్క దాసుడు" అని అర్థమిస్తుంది. సామ్రాజ్యాధినేతకును కప్పం చెల్లించే సామంత రాజునకును మధ్య కుదిరిన ఒప్పందం, ఒక గొప్ప సామ్రాజ్యాధినేతకును (లేక, భూస్వామి), అతనికంటె అల్పుడైన రాజు మరియు దేశమునకును మధ్య కుదిరిన ఒక అంతర్జాతీయ ఒప్పందమై యుండినది. ఈ ఒప్పందముల ప్రకారం, అల్పుడైన దేశాధినేత మరియు అతని దేశం ఈ గొప్ప సామ్రాజ్యాధినేతకు కప్పం చెల్లించేవారుగా తమ సేవలనందించారు.

బైబిలుకు సంబంధించిన ప్రాచీన ప్రపంచం, సామ్రాజ్యములతో కూడిన ప్రపంచమై యుండినది, గనుక అనేక విధాలుగా, ఈ రాజకీయ వాస్తవము ప్రాచీన పశ్చిమ ఆసియా భూప్రదేశాన్ని అత్యధికంగా అధిగమించింది, తత్ఫలితంగా దాదాపు జీవితంలోని ప్రతి విషయమును గూర్చి ప్రజలు ఆలోచించిన విదానములకు అది రూపమిచ్చింది. సామ్రాజ్యములు స్థాపింపబడుచు, నిర్వహింపబడుచు, పరిపాలింపబడుచుండిన విధానాల విషయంలో ఇది నిశ్చయంగా నిజమైయుండినది. ప్రాచీన ప్రపంచంలో, ఐగుప్తునేలిన ఫరో వంటి గొప్ప రాజులు, హిత్తీయుల నేలిన శక్తిమంతమైన రాజులు, లేదా సిరియా దేశమునేలిన సామ్రాజ్యధినేతలు బలహీనమైన రాజ్యాలను మరియు పట్టణములుండిన రాష్ట్రాలను పరాజితులను చేయుట ద్వారా లేదా కలుపుకొనుట ద్వారా వారి రాజ్యముల సరిహద్దులను విస్తరింపజేసుకొనుచుండిరి. సహజంగానే, ప్రతి అంతర్జాతీయ సంబంధం ఒకే విధానంలో నిర్వహింపబడలేదు, కాని వాటిలో అనేకం సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ అని మనమిప్పుడు పిలుస్తున్న వాటి ద్వారా క్రమబద్ధీకరణము గావింపబడుచు నిర్వహింపబడ్డాయి. సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ పాత నిబంధన అధ్యయనములకు అనేక కారణాలనుబట్టి ప్రాముఖ్యమైయున్నవి, కాని మేము ప్రత్యేకించి ఒకే ఒక్క ముఖ్య ఆలోచనను గూర్చి ఎక్కువగా ఆలోచిస్తున్నాము: సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ వారి రాజ్యముల కార్యనిర్వాహణ నిమిత్తమై రాజుల చేత రూపొందింపబడినవి.

ఈ సామ్రాజ్య సంబంధమైన ఏర్పాట్లు ఎటువంటివై యుండెనో కొంతైనా అవగాహన చేసుకోడానికి, సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ యొక్క కొన్ని నమూనాలను వర్ణించడం సహాయకరంగా ఉంటుంది. అరుదైన మినహాయింపులతో, సాంప్రదాయికమైన ఈ ప్రాచీన ఒప్పందాల లక్షణాలు ముందుగా ఊహించుకొనదగిన మూడింతల నమూనాను అనుసరించాయి. మొదటిదిగా, ఈ ఒప్పందాలు రాజు ప్రదర్శించు ఉదారతపై, తనకు కప్పం చెల్లించుచుండిన సామంత రాజులకు సామ్రాజ్యాధినేత చూపించిన దయపై కేంద్రీకరింపబడిన దృష్టికోణంలో ప్రవేశపెట్టబడినవి. రాజు తనను తానే ఒక మహిమాన్వితమైన, స్తోత్రార్హుడైన రాజుగా గుర్తించుకొనిన ప్రస్తావనతో అవి ప్రారంభమయ్యాయి. చరిత్రలోని కొన్ని దశలలో, ప్రస్తావన తదనంతరము దానిలో రాజు ప్రజల కొరకు చేసిన అనేక మంచి విషయాలు వర్ణింపబడిన చారిత్రాత్మకమైన ఒక నాంది చేకూర్చబడుచుండినది.

సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లోని రెండవ ప్రధాన భాగం, సామంత రాజులు సామ్రాజ్యాధినేతల పట్ల కలిగియుండవలసిన రాజభక్తి విషయంపై దాని దృష్టిని కేంద్రీకరించింది. సామంత రాజులు సామ్రాజ్యాధినేతల పట్ల ప్రదర్శించాల్సిన విధేయత వివరాలను అవి తెలియజెప్పాయి. సామంత రాజులు సామ్రాజ్యాధినేత రాజ్యములో జీవించాల్సిన విధివిధానములను వివరించిన నియమ నిబంధనల జాబితాలు ఇవ్వబడియుండినవి.

సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లోని మూడవ ప్రధాన భాగం, సామంత రాజులు సామ్రాజ్యాధినేతల పట్ల ప్రదర్శించు రాజభక్తి మరియు రాజద్రోహము విషయంపై దాని దృష్టిని కేంద్రీకరించింది. నమ్మకమైన దాసులకు మరి ఎక్కువ ప్రతిఫలములు వాగ్దానం చేయబడినవి, కాని అపనమ్మకస్తులైన దాసులు వారి సామ్రాజ్యాధినేతల చేత నానా విధములుగా శిక్షింపబడుదురని బెదిరింపబడిరి.

ఈ విధమైన ఒప్పందాలలో ఇతర అంశాలు కూడా ఉండినవి. ఉదాహరణకు, చేసుకొనబడిన ఒప్పందాలకు సంబంధించిన దస్తావేజులకు భద్రత కల్పింపబడింది, మరియు చేసుకొనబడిన ఒప్పందములలోని షరతులేవియును మర్చిపోబడకుండునట్లు ఒప్పందములు చేసుకొనిన ఇరుపక్షముల వారిని కనిపెట్టుకొని కాపాడుటకు దైవసంబంధమైన సాక్షులు పిలువబడిరి. కాని సామ్రాజ్యాధినేత మరియు సామంతరాజు మధ్య గల సంబంధమును గూర్చిన ప్రధానాంశము ఈ విధంగా ఏర్పాటుచేయబడినది. అల్పులైన సామంత రాజులు మరియు దేశముల పట్ల గొప్ప రాజులు ఉదారతను ప్రకటించారు. సామ్రాజ్యాధినేతలు దయ చూపించారు గనుక, వారికి కప్పం చెల్లించుచుండిన సామంత రాజులు వారికి రాజభక్తితో కూడిన సేవలను అందించాలని కోరుకొనుచుండిరి. ఇంకా, సామంత రాజుల రాజభక్తి మరియు రాజద్రోహమునకు సంబంధించిన అనేక నిర్మాణాత్మకమైన మరియు వ్యతిరేకార్థకమైన పర్యవసానములను వారు ఏర్పాటు చేశారు. మనము తరువాత చూడబోతున్నట్టుగా, పాత నిబంధన ఒడంబడికల స్వభావమును మరియు అవి దేవుని రాజ్యముతో కలిగియున్న సంబంధమును మనము మరి ఎక్కువ స్పష్టంగా అర్థం చేసుకొనునట్లు సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లోని ఈ మూడు ప్రధానాంశములు మనకు సహాయకరంగా ఉంటాయి.

సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ ను గూర్చిన మౌలిక అవగాహనను మనస్సులో ఉంచుకొనడమును బట్టి ఒడంబడికలకును మరియు రాజ్యమునకును మధ్య గల సంబంధములను మనము అన్వేషించునప్పుడు అవి మనకు సమకూర్చగల పరిజ్ఞానములను మనము చూడగలము.

## బైబిలు సంబంధమైన పరిజ్ఞానములు

విశాల దృష్టికోణంతో చూచినట్లయితే, ఒడంబడిక (లేక berît) అనే పదము విభిన్నమైన అనేక సంబంధాలను వర్ణిస్తుందనే విషయాన్ని మనము ప్రారంభములోనే చెప్పుకొనడం ఉత్తమం. స్నేహితులు, దాంపత్య భాగస్వాములు, రాజకీయ నాయకులు, ఆ యా తెగలు మరియు దేశాల మధ్య నుండు సంబంధాలను అది సూచిస్తుంది. ఈ సంబంధాలన్నీ పాత నిబంధనలో ఒడంబడికలు అని సంబోధింపబడ్డాయి ఎందుకనగా అవి అన్యోన్యమైన కర్తవ్యములు మరియు అపేక్షలతో ప్రజలను పద్ధతి ప్రకారంగా ఒకరితో నొకరిని ముడివేశాయి. కాని వారి ఒడంబడికలు అనేక విధాలుగా విభిన్నమైనవైయుండునంతగా ఈ సంబంధాలు బహువిధమైనవై యుండినవి. దీనికి మించి, విభిన్నమైనవైయున్న ఈ ఒడంబడిక సంబంధాలను లేఖనాలు కొన్ని పర్యాయాలు దేవుడు తన ప్రజలతో కలిగియున్న సంబంధంతో పోల్చుతున్నవి. ఉదాహరణకు, దేవునితో మనకున్న సంబంధం వివాహముగా, కుటుంబముతో నుండు బంధముగా, స్నేహముగా వర్ణింపబడింది. కాబట్టి, విభిన్న రకములైయున్న ఈ ఒడంబడికల నుండి మనలను గూర్చి మరియు దేవుని గూర్చి మనము ఎంతో నేర్చుకొనవచ్చు.

కాని ఈ పాఠములోని మన ఆందోళన విస్తృతమైన సాదృశ్యముల పరంపరను గూర్చినది కాదు, కాని పాత నిబంధనలోని నిర్దిష్టమైన ఒక ఒడంబడిక గూర్చినదై, అనగా దైవసంబంధమైన ఒడంబడికల గూర్చినదైయున్నది. ఇవి దేవుడు తానే తన ప్రజలతో చేసిన ఒడంబడికలైయున్నవి. దేవుడు పాత నిబంధనలో ఇటువంటి ఆరు ప్రధాన సామూహిక ఒడంబడికలు చేశాడు. ఆయన ఆదాము, నోవహు, అబ్రాహాము, మోషే, దావీదు మరియు క్రీస్తుతో ఒడంబడికలు చేశాడు. ఈ పాఠములో, ఈ ఒడంబడికల స్వభావమును అర్థం చేసుకొనుచు వాటికిని దేవుని రాజ్యమునకును గల సంబంధమేమై యున్నదో తెలుసుకొనుట మన ప్రాథమిక ఆసక్తియైయున్నది.

గనుక ఇప్పుడు, మనము దైవసంబంధమైన ఈ ఆరు ఒడంబడికలను ఈ పాఠంలో అన్వేషించుదాము. అయితే ఈ సమయంలో, పాత ఒడంబడికల స్వభావమును మనము అర్థంచేసుకోడానికి సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ మనకు సహాయకరంగా ఉంటున్న విధానాన్ని సోదాహరణంగా తేటపరచడానికి ఒడంబడికను గూర్చి అనగా, ఆయన మోషేతో చేసిన ఒడంబడికను గూర్చి మనము క్లుప్తంగా తెలుసుకొందాము. మన ఉద్దేశముల నిమిత్తము, ప్రత్యేకంగా దేవుడు మోషేతో చేసిన ఒడంబడిక చక్కగా సరిపోతున్నది, ఎందుకనగా ఆయన పాత నిబంధనలో చేసిన ఇతర ఒడంబడికల కంటె ఎంతో ఎక్కువ ఈ ఒడంబడికను గూర్చి బయలుపరచాడు.

దేవుడు మోషేతో చేసిన ఒడంబడికను మనము గమనించినప్పుడు, అది ప్రాచీన పశ్చిమ ఆసియాలోని సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ ను పోలిన విధానాలలో ఏర్పాటు చేయబడిందనే విషయం వెంటనే తెలిసిపోతుంది. దేవుడు మోషేతో చేసిన నిబంధన, మనము చూచిన ఒప్పందాలలోని అవే మూడు అంశాలుగలదై యున్నది. మౌలికమైన అవగాహన ప్రకారం, దేవుడు చేసిన నిబంధనలు, ఇశ్రాయేలీయుల గొప్ప దేవుడుగా ఆయన తన రాజ్యమును పరిపాలించడానికి ఏర్పరచుకొనినవై యుండినవని మనము అర్థం చేసుకోడానికి ఈ పోలిక మనకు సహాయకరంగా ఉంటుంది.

ఈ సమయంలో ఈ పోలికను బయలుపరచు ఒక వాక్యభాగాన్ని ప్రత్యేకంగా చూడటం మనకు సహాయకరంగా ఉంటుంది. నిర్గమ 19:4-6లో, ఇశ్రాయేలీయులతో చేయబడిన నిబంధనను దేవుడే మోషే ద్వారా ఈ క్రింది విధంగా ప్రవేశపెట్టాడు:

> నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కలమీద మోసి నా యొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి. కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము (నిర్గమ 19:4-6).

ఇశ్రాయేలు జనాంగము వాగ్దాన దేశములో ప్రవేశించుటకు ప్రయాణంచేస్తూ, సీనాయి పర్వతము దగ్గర సమావేశమైనప్పుడు దేవుడు వారితో చేసిన నిబంధన సన్నివేశానికి ఈ వచనములు తెరదించుచున్నవి మరియు సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లో ప్రధానమైన మూడు అంశాలను ఇవి చాలా వరకు స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయి.

సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లో ప్రధానంగా మూడు అంశాలుండినవను విషయాన్ని మీరు గుర్తుకు తెచ్చుకొనగలరు: రాజు యొక్క ఉదారత ప్రతిపాదింపబడుట, సామ్రాజ్యాధినేతల పట్ల ప్రదర్శింపబడవలసిన రాజభక్తి, మరియు ప్రదర్శింపబడిన రాజభక్తి మరియు రాజద్రోహమునకు ప్రతిఫలంగా ఇయ్యబడు బహుమానము లేదా దండన. నిర్గమ 19:4-6లో ప్రవేశపెట్టబడిన విధంగా, ఇవే మూడు ఆలోచనలు దేవుడు మోషేతో చేసిన నిబంధనలో కూడా అగుపించడమనేదిచాలా ఆసక్తికరమైన విషయమే.

మొదటిదిగా, దేవుడు వారిని ఎంతో అనుగ్రహపూర్వకంగా ఐగుప్తు బానిసత్వములో నుండి విడిపించిన విధానములో ప్రదర్శింపబడిన దైవసంబంధమైన ఔదార్యమును దేవుడు ఇశ్రాయేలీయులకు మొదట జ్ఞాపకం చేశాడు. నిర్గమ 19:4లో ఆయన ఇలా సెలవిస్తున్నాడు:

> నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో, మిమ్మును గద్ద రెక్కలమీద మోసి నా యొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి (నిర్గమ 19:4).

ప్రాచీన పశ్చిమ ఆసియాను ఏలిన సామ్రాజ్యాధినేతల వలె, ఆయన వారి యెడల దయగల రాజైయుండెనని దేవుడు ఇశ్రాయేలీయులకు జ్ఞాపకం చేశాడు; ఆయన వారిని ఐగుప్తు చేతిలో నుండి విడిపించడం ద్వారా గొప్ప కార్యాలు చేశాడు, గనుక ఆయన తన ప్రజల పట్ల ఉదారతను ప్రదర్శించిన సందర్భములో ఆయన వారితో నిబంధన చేసుకొనవలెనని ఆశించాడు.

రెండవదిగా, మానవులు రాజభక్తి గలవారిగా ఉండాలని దేవుడు కోరాడు. నిర్గమ 19:5ను మరొక పర్యాయం గమనించండి:

> కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు (నిర్గమ 19:5).

ప్రాచీన పశ్చిమ ఆసియాకు చెందిన సామ్రాజ్యాధినేతల వలె, మానవ సామంతరాజులైన ఆయన ప్రజల నుండి దేవుడు రాజభక్తిని కోరాడు. మోషేతో చేయబడిన నిబంధన మానవుని మంచి పనుల మీద కాదు గాని దేవుని కనికరముపై ఆధారపడినదై యుండినప్పటికిని, తన దాసులు ఆయన యెడల రాజభక్తిగలవారై యుండాలని దేవుడు కోరాడు, మరియు వారు తమ రాజభక్తిని ప్రదర్శింపగల అనేక మార్గములను మోషేతో చేయబడిన నిబంధన స్పష్టంగా వివరించినది. నిబంధనలోని నియమముల పట్ల ప్రజలు తమ విధేయతను చూపవలసియున్నది.

మూడవదిగా, దేవుని ప్రజలు ప్రదర్శించిన రాజభక్తికి గల ప్రతిఫలములు, రాజద్రోహమునకు గల దండన మొదలైన పర్యవసానములను కూడా మోషేతో చేయబడిన నిబంధన తెలియజెప్పినది. నిర్గమ 19:5-6లో ఈ అంశము స్పష్టమవుతున్నది:

> కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా నిబంధన ననుసరించి నడిచినయెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదేగదా. మీరు నాకు యాజక రూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము (నిర్గమ 19:5-6).

ప్రాచీన పశ్చిమ ఆసియాను ఏలిన సామ్రాజ్యాధినేతల వలెనే, ప్రజలు ఆయన పట్ల నమ్మకస్తులై యున్నట్లయితే, వారు గొప్ప దీవెనలు పొందెదరనే విషయాన్ని దేవుడు స్పష్టంగా తెలిపాడు — వారు స్వకీయ సంపాద్యమై యుందురు, యాజక రూపకమైన రాజ్యమైయుందురు. మరియు సంబంధిత సూచనను బట్టి, వారు అపనమ్మకస్తులైన యెడల, వారు ఈ గొప్ప దీవెనలు పొందరుగాని శపింపబడుదురు.

కాబట్టి, సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ యొక్క మూడింతల నమూనా దేవుడు మోషేతో చేసిన నిబంధనలో కనబడుతున్నదనే విషయాన్ని మనము గమనిస్తున్నాము. సామ్రాజ్యాధినేతలు వారికి కప్పం చెల్లించుచుండిన సామంత రాజుల పట్ల దయగలవారై యుండిరని వారు సాధికారంతో చెప్పుకొనినట్లు, దేవుడు ఇశ్రాయేలీయులతో తన నిబంధన చేసినప్పుడు, వారి యెడల ఆయనకుండిన దైవసంబంధమైన అనుగ్రహమును మొదట స్థిరపరచాడు. దేవుడు మానవుల నుండి కోరుచుండిన రాజభక్తిని గూర్చిన ఏర్పాట్లను ఈ నిబంధన కొనసాగించింది, మరియు దేవుని యెడల రాజభక్తిని ప్రదర్శించువారికి ప్రాప్తించునని ప్రజలు ఆశించగల దీవెనలను మరియు రాజద్రోహమును ప్రదర్శించువారికి విధింపబడునని తెలుసుకొనవలసిన శాపములను ఈ నిబంధన నిర్దిష్టంగా తెలియజేసినది.

సుజెరైన్-వస్సల్ ట్రీటిస్ లోని అంశములను మోషేతో చేయబడిన నిబంధన ప్రతిబింబించుచున్నదనే వాస్తవము దేవుడు ఇశ్రాయేలీయులకు కొన్ని విషయాలను బయలుపరచాడని విశదపరచుచున్నది, అవి ఏమనగా, ప్రాథమిక స్థాయిలోనే, అనగా దేవుడు తన ప్రజలతో నిబంధన చేసినప్పుడే, ఆయన వారికి గొప్ప దేవుడైయున్నాడు మరియు ఆయన వారి సామ్రాజ్యాధినేతయై యున్నాడు గనుక వారు ఆయనకు సామంత రాజులైయున్నారని అనుకొనవలెనని ఆయన కోరుతున్నాడు. పాత నిబంధనలోని దైవసంబంధమైన నిబంధనలు అవశ్యముగా రాజభక్తితో కూడిన ఏర్పాట్లై యుండినవి. దేవుని రాజ్యము మరియు నిబంధనలు జంటగా ఒకదానితో మరొకటి సమీప సంబంధంగలవై ఉంటాయి ఎందుకనగా నిబంధనలు, దేవుడు తన రాజ్యమును ఏలడానికి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రయోజనపడిన సాధనములై యుండినవి. అవి దేవుని రాజ్యమునకు సంబంధించిన పరిపాలనములై యుండి, దేవుని రాజ్యము భూదిగంతముల వరకు విస్తరించవలసి యుండిన నిర్ణీత గమ్యమునకు ముందుకుతీసుకొని వెళ్లుచుండినవి.

దేవుని రాజ్యములోని జీవితమును క్రమబద్ధం చేయడము లేదా దేవుని రాజ్య కార్యనిర్వాహణను కొనసాగించడము, దైవసంబంధమైన నిబంధనల ప్రాథమిక పనైయుండినదనే విషయాన్ని మనము తెలుసుకొన్నాము, గనుక ఇప్పుడిక రెండవ అంశమును అర్థం చేసుకొనగలము: ఆ అంశమేమనగా, పాత నిబంధనలోని ఒడంబడికలను గూర్చిన చారిత్రాత్మక వికాసములు.

## నిబంధనల చరిత్ర

మనము ఇంతకు మునుపటి పాఠములో నేర్చుకొన్నట్టుగా, పాత నిబంధనలోని దేవుని రాజ్యము చాలా జటిలమైనదై యుండినది. దేవుని రాజ్యము భూదిగంతములను చేరవలెనను ధ్యేయము దిశగా అభివృద్ధి చెందుచుండిన తరుణంలో అది అనేక విభిన్నమైన కాలావధుల గుండా లేక, యుగారంభముల గుండా వెళ్లినది. ఈ సమయంలో, రాజ్యమునకు సంబంధించిన ప్రతి కాలావధిలోను లేక దశలోను, రాజ్యాభివృద్ధికి చెందిన ప్రతి దశలో ప్రజలు ఎదుర్కొనుచుండిన నిర్దిష్టమైన విషయాలను సంబోధించిన నిబంధనలను దేవుడు ప్రవేశపెట్టాడనే విషయాన్ని మనము తెలుసుకొంటాము. పాత నిబంధనలోని దైవసంబంధమైన ఒడంబడికల చరిత్రతో వ్యవహరించడానికి మనకు అనేక మార్గాలున్నాయి. సంబంధిత చరిత్రను మనము మూడు ముఖ్యమైన దశలలో అన్వేషించుదాము: మొదటిదిగా, సార్వత్రిక నిబంధనలు; రెండవదిగా, జాతీయ నిబంధనలు; మూడవదిగా, క్రొత్త నిబంధన.

మనము ఇదివరకే పేర్కొనిన విధంగా, పాత నిబంధన అంతటిలో విస్తరించియున్న దైవసంబంధమైన ఆరు ప్రధాన నిబంధనలున్నాయి: దేవుడు ఆదాముతో, నోవాహుతో, అబ్రాహాముతో, మోషేతో, దావీదుతో మరియు క్రీస్తుతో చేసిన నిబంధనలు. ఈ ఆరు నిబంధనలను, దీనికి ముందటి పాఠంలో దేవుని రాజ్యమును గూర్చి మనము వర్ణించిన చారిత్రాత్మక దశలతో కూడా సమరేఖలోనికి తెచ్చునట్లు మనము వీటిని మూడు గుంపులుగా విభజించుదాము. ఆదిమ కాలములో ఆదాము మరియు నోవాహుతో చేయబడిన సార్వత్రిక నిబంధనలను గూర్చి చెప్పుకొందాము. ఇశ్రాయేలీయులు తన స్వకీయ సంపాద్యమైన ప్రత్యేక జనముగా ఉండిన తరుణంలో దేవుడు వారికి అత్యంత సన్నిహితుడగుచుండిన కాలములో, అబ్రాహాము, మోషే మరియు దావీదుతో చేయబడిన జాతీయ నిబంధనలను గూర్చి చెప్పుకొందాము. మరియు రాజ్యము యొక్క పాత నిబంధన దశకు సంబంధించిన కాలములోని క్రీస్తునందలి క్రొత్త నిబంధనను గూర్చి చెప్పుకొందాము. కాబట్టి, మనము దైవ సంబంధమైన నిబంధనలను గూర్చి చర్చించు సందర్భములో, నిబంధనలకు సంబంధించిన ఈ మూడు గుంపులను, పాత నిబంధన చరిత్రలో అవి అభివృద్ధి చెందిన ప్రకారం ఒక్కొక్కటిగా చూద్దాము. మొదటిదిగా, ఆదిమ చరిత్ర కాలములో దేవుడు స్థాపించిన సార్వత్రిక నిబంధనలను చూద్దాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## సార్వత్రిక నిబంధనలు

ఆదాము మరియు నోవహుతో చేయబడిన నిబంధనలను మనము "సార్వత్రికమైనవి" అని సంబోధిస్తాము ఎందుకనగా అవి దేవుడు మరియు సమస్త మానవాళి మధ్య చేయబడినవి. ఆదిమ కాలములో, ఈ నిబంధనలు చేయబడినప్పుడు, ఇశ్రాయేలీయులను తన ప్రత్యేకమైన జనముగా దేవుడు ఇంకా గుర్తించలేదు. దానికి బదులుగా, ప్రతి జాతి మరియు ప్రతి జనాంగములోని ప్రతి ఒక్కరికి ఆదాము మరియు నోవాహు ప్రతినిధులై యుండిరి. తత్ఫలితంగా, వారి విషయంలో సంభవించినది వారి తదనంతరము రానైయుండిన ప్రతి మానవుని జీవితాన్ని ప్రభావితం చేసినది.

ఈ సార్వత్రిక నిబంధనలు ఆదిమ కాలములో దేవుని రాజ్య కార్యనిర్వాహకము యొక్క అవసరమును తీర్చాయి. దేవుడు సమస్త మానవాళితో ఎల్లప్పటికిని కలిగియుండు తన సంబంధమును ఆధీనంలో ఉంచిన అత్యంత మౌలిక ఏర్పాట్లను నెలకొల్పిన సమయం ఇదే.

దేవుడు ఆదాముతో చేసిన నిబంధనతో మొదలుపెట్టి, ఆ తరువాత నోవాహుతో చేసిన నిబంధనతో పాటు సార్వత్రికమైన ఈ నిబంధనలను కాలక్రమానుసారమైన వరుస క్రమంలో పరిశీలించి చూద్దాము. దేవుడు ఆదాముతో చేసిన నిబంధనను గూర్చి మొదట యోచించుదాము.

### ఆదాము

మనకందరికి తెలిసిన విధంగా, ఆదాము, దేవుడు సృజించిన మొదటి మానవుడై యుండెను, గనుక మనము దేవుడు ఆదాముతో చేసిన నిబంధనను గూర్చి చెప్పుకొనునప్పుడు, మనము మానవ చరిత్రను గూర్చి తలంచడానికి సాధ్యమైన మునుముందటి కాలమును ప్రస్తావిస్తున్నామని అర్థం. దేవుడు ఆదాముతో చేసిన నిబంధనను గూర్చిన బైబిలు బోధ మానవ జీవితమునకు అత్యంత మౌలికమైన లేక మూలాధారమైన పరిమాణములపై దాని దృష్టిని కేంద్రీకరించుచున్నదని మనము కనుగొనడంలో ఆశ్చర్యమేమియు లేదు.

ఆదాముతో చేయబడిన నిబంధన ఆదికాండములోని మొదటి మూడు అధ్యాయాలలో గల సృష్టిని గూర్చిన వివరణాత్మక వృత్తాంతములలో కనబడుచున్నది. ఇదే సమయంలో, దేవుడు అబ్రాహాముతో విధ్యుక్తమైన ఒక నిబంధన చేశాడనంటే కొందరు క్రైస్తవులు సమ్మతించరని మనము పేర్కొనవలసియుంటుంది. ఇట్టి విశ్వాసులలో అనేకమంది వారి దృక్పథాలకు "నిబంధన" అనే పదం వాస్తవంగా ఆదికాండము మొదటి మూడు అధ్యాయాలలో కనబడదనే వాస్తవాన్ని ఆధారం చేసుకొంటారు, మరియు ఇంకొందరైతే దైవ సంబంధమైన నిబంధనల ప్రాథమిక రూపురేఖలు ఈ అధ్యాయాలలో కనబడవని కూడా తర్కిస్తారు. అయినప్పటికిని, దేవుడు మానవ జాతికి ప్రతినిధియై యుండిన అబ్రాహాముతో వాస్తవంగా ఒక నిబంధనను చేశాడని మూడు నిదర్శనాలు బలముగా సూచిస్తున్నాయి. మొదటిది, ఈ పాఠంలోనే మనము తరువాత చూడబోతున్నట్టుగా, దివ్యమైన నిబంధనలలోని మౌలిక అంశాలు ఆదికాండము మొదటి మూడు అధ్యాయాలలో నిజముగా ఉన్నాయి. దేవుని ఔదార్యము, మానవుని రాజభక్తి, మరియు రాజభక్తికిని రాజద్రోహమునకును సంబంధించిన పర్యవసానములు ఈ మూడు అధ్యాయాలలో కనబడుతున్నాయి.

దేవుడు అబ్రాహాముతో నిబంధన చేసుకొన్నాడని చెప్పడానికి సరిపడు రుజువు హోషేయ 6:7లో కలదు. అక్కడ ఇలా వ్రాయబడియున్నది:

ఆదాము [లేక "మానవాళి" అని అనువదించవచ్చు] నిబంధన మీరినట్లు వారు నాయెడల విశ్వాస ఘాతకులై నా నిబంధనను మీరియున్నారు (హోషేయ 6:7).

ఈ వాక్యభాగము ఆదాము ఏదెను తోటలో చేసిన పాపముతో ఇశ్రాయేలీయుల పాపిష్టితనమును పోల్చుచున్నది, మరియు ఈ రెండు విషయాలు నిబంధనను ఉల్లంఘిస్తున్నాయని చెప్పుతున్నది. ఆదాము ఏదెను తోటలో ఉల్లంఘించినట్లే, ఇశ్రాయేలు నిబంధనను ఉల్లంఘించినది.

దేవుడు ఆదాముతో నిబంధన చేశాడని చెప్పడానికి గల మూడవ రుజువు ఆదికాండము 6:18లో కనబడుతున్నది. వాస్తవంగా "నిబంధన" అనే పదం బైబిలులో కనబడుతున్న మొట్టమొదటి వాక్యభాగమైయున్న ఆది 6:18లో, దేవుడు నోవహుతో ఇలా సెలవిస్తున్నాడు:

నీతో నా నిబంధన స్థిరపరచుదును (ఆది. 6:18).

ఈ వాక్యభాగము భావగర్భితమైనదై యున్నది ఎందుకనగా, "నీతో . . . స్థిరపరచుదును" అని అనువదింపబడిన పదజాలము సామాన్యంగా ఒక నిబంధనను "మొదలుపెట్టుటకు" లేక "చొరవ చూపుటకు" అని కాదు కాని అదివరకే చేయబడిన నిబంధనను "రూఢిపరచుటకు" అని అర్థమిస్తుంది. నోవహుతో చేయబడిన నిబంధన అదివరకే చేయబడిన నిబంధన, అనగా ఆదాముతో చేసిన నిబంధన యొక్క నిశ్చయతగా నివేదింపబడింది.

దేవుడు ఆదాముతో చేసిన దైవసంబంధమైన ఒప్పందమును మనము "నిబంధన" అని పిలిచినా పిలువకపోయినా, దేవుడు ఆదాముతో పావనమైన సంబంధం కలిగియుండెననియు, ఆదాము మానవ జాతి అంతటికి ప్రతినిధియై యుండెననియు స్పష్టంగా తెలియుచున్నది. దేవుడు మానవ జాతితో కలిగియుండిన సంబంధము యొక్క అత్యంత మూలాధారమైన లక్షణములను స్థాపించడమనేది ఆదాముతో చేయబడిన ఈ ఏర్పాటు లేక నిబంధన యొక్క ప్రధానాంశమై యుండినది మరియు ఈ హేతువునుబట్టి, మనము దానిని మూలాధారముల నిబంధన అని పిలువవచ్చు. ఈ నిబంధనలో, దేవుడు జీవితమునకు మూలాధారమైన నమూనాలను ఈ లోకంలో జీవిస్తున్న సమస్త మానవుల కొరకు ఏర్పాటుచేశాడు. ఆదాము మరియు హవ్వ రాజసముగల మరియు యాజకత్వముగల పోలికలుగా, ఆయన రాజ్యమును భూదిగంతముల వరకు వ్యాపింపజేస్తూ దేవుని సేవించడానికి అభిషేకింపబడిరి. వారు పరీక్షింపబడ్డారు కాని విఫలులయ్యారు. వారు తమ తిరుగుబాటుతనమును బట్టి శ్రమనొందారు, కాని నిరీక్షణ వారిముందుంచబడింది. దేవుడు ఆదాముతో చేసిన నిబంధన మానవులు దేవునితో కలిగియుండగల సంబంధముల యొక్క అభీష్టమైన పరిధులను ఎల్లప్పటికీ నియమించినదని సంక్షిప్తంగా చెప్పుకొనవచ్చు. అది మనము ఆయన రాజ్యములో వహించాల్సిన పాత్రల పునాదులను నెలకొల్పినది.

## నోవహు

దేవుడు నోవహుతో చేసిన నిబంధన, రెండవ సార్వత్రిక నిబంధనయై యున్నది. ఈ నిబంధనను గూర్చి ఎంతో చెప్పుకొనవచ్చు, కాని ప్రస్తుతానికి కేవలము బైబిలు ఉదంతములో అగ్రస్థానం వహించు కొన్ని మరి ఎక్కువ ప్రాముఖ్యమైన విషయాలను మేము మీకు పరిచయం చేస్తాము. నోవహుతో చేయబడిన నిబంధన దేవుని రాజ్యములోని ప్రాచీన కాలములో కూడా స్థాపింపబడి సమస్త మానవాళి ఎదుర్కొను కొన్ని మౌలిక విషయాలకు సంబంధించినదై యుండినది.

దేవుడు నోవహుతో చేసిన నిబంధన ఆదికాండములోని రెండు అధ్యాయాలలో, ఆది. 6వ మరియు 9వ అధ్యాయాలలో పేర్కొనబడింది. ఆది. 6:18లో దేవుడు సెలవిచ్చిన మాటలు వినండి:

> **అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను (ఆది. 6:18).**

మనమిదివరకే పేర్కొనినట్లు, దేవుడు నోవహుతో చేసిన నిబంధన దాని సొంత ప్రాముఖ్యతగలదై పూర్తిగా ఒక క్రొత్త నిబంధన కాదు. అది వాస్తవంగా సువ్యవస్థితమైన ఏర్పాటై యుండెను, అనగా, దేవుడు ఆదాముతో చేసిన నిబంధన లేక ఏర్పాటును బలపరచుచుండినది.

దేవుడు నోవాహుతో చేసిన నిబంధనలో నొక్కివక్కాణింపబడిన విషయమేమిటి? ఈ ప్రశ్నకు సమాధానం మనకు జలప్రళయం తరువాత అనగా, దేవుడు వాస్తవంగా నోవహుతో తన నిబంధనను చేసిన సందర్భములో దొరుకుతుంది. ఆది. 9:9-11లో ఈ నిబంధన ఉదంతమును మనము చదవవచ్చు:

> **ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతాన ముతోను మీతోకూడనున్న ప్రతి జీవితోను, . . . సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. . . భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను (ఆది. 9:9-11).**

మనమిక్కడ గమనించుచున్నట్టుగా, దేవుడు నోవహుతో చేసిన నిబంధన ఆనాటి నుండి ప్రతి జీవిని కొన్ని చాలా ముఖ్యమైన రీతులలో ప్రభావితం చేసింది.

సృష్టి క్రమములో సుస్థిరతను గూర్చిన అభయమియ్యడానికి నోవహు నిబంధన ప్రవేశపెట్టబడింది మరియు ఈ హేతువునుబట్టియే ఈ నిబంధన సుస్థిరతను గూర్చిన నిబంధన అని యుక్తముగా పిలువబడింది. మీరు జ్ఞాపకం చేసుకొనుచున్నట్టు, నోవహు మరియు అతని కుటుంబము ఓడలో నుండి బయటికి వచ్చినప్పుడు, మానవ జాతి పాపము పట్ల చూపుచుండిన ఉన్ముఖతను దేవుడు అంగీకరించాడు, గనుక తన రాజ్యము యొక్క సంకల్పములు నెరవేర్చబడగల ఒక దీర్ఘకాలిక వ్యూహమును బయలుపరచాడనే విషయాన్ని మనము ఇంతకు మునుపటి పాఠంలో నేర్చుకున్నాము. ఆది. 8:21-22లో ఇలా వ్రాయబడియున్నది:

> **ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను. ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను. భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును, కోతకాలమును శీతోష్ణములును వేసవి శీత కాలములును రాత్రింబగళ్లును ఉండక మానవని తన హృదయములో అనుకొనెను (ఆది. 8:21-22).**

ఈ వ్యూహమును సాధించడానికి, దేవుడు నోవహుతో తన నిబంధనను స్థాపిస్తూ, మానవ జాతి పతనమైన ఈ ప్రపంచంలో దాని గమ్యమును చేరుకొనునట్లు ప్రకృతి సుస్థిరంగా నిలిచియుంటుందని వాగ్దానం చేశాడు. ఈ సార్వత్రిక నిబంధన, ఆదాముతో చేసిన నిబంధన వలెనే, సమస్త స్థలములలోని

సమస్త జనులకు సకల కాలములయందు వర్తించు మానవుల ఉనికి కొరకైన ప్రాథమిక వ్యవస్థలను స్థాపించింది.

దేవుడు తన రాజ్యమునకు సంబంధించిన ప్రాథమిక క్రమమును ఎలా నెలకొల్పాడో, ఆయన ఆదాము మరియు నోవహుతో చేసికొనిన నిబంధనల ద్వారా తన రాజ్యమునకు సంబంధించిన సంకల్పములను ఎలా సాధించాడో మనము తెలుసుకొన్నాము, గనుక ఇప్పుడు మన దృష్టిని పాత నిబంధన ఇశ్రాయేలు ప్రధాన స్థానం వహించిన రాజ్యమును గూర్చిన కాలము వైపు మళ్లించుదాము.

## జాతీయ నిబంధనలు

దేవుని రాజ్యము ప్రాచీన చరిత్ర నుండి దేవుడు తన దృష్టిని మరి ముఖ్యంగా ఇశ్రాయేలు జనాంగముపై కేంద్రీకరించిన కాలము వరకు కొనసాగుచుండగా, దేవుడు మూడు జాతీయ నిబంధనలను స్థాపించాడు. మనము ఈ నిబంధనలను "జాతీయ నిబంధనలు" అని యుక్తముగా పిలువవచ్చు ఎందుకనగా అవి ప్రత్యేకించి దేవుడేర్పరచుకొనిన జనులుగా ప్రత్యేకించుకొనబడిన ఇశ్రాయేలు జనాంగముతో ముడిపడియున్నవి. దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనతో మొదలుపెట్టి, ఆ తరువాత ఆయన మోషేతో చేసిన నిబంధనను, చివరగా దావీదుతో చేసిన నిబంధనను చర్చిస్తూ, జాతీయ నిబంధనలను మనము కాలక్రమానుగత క్రమములో చూద్దాము.

### అబ్రాహాము

మొట్టమొదటి జాతీయ నిబంధన అబ్రాహాముతో చేయబడింది, గనుక అబ్రాహాము ఇశ్రాయేలీయుల పితరుడుగా గుర్తింపబడినాడు. దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనను గూర్చి మనకు ఆదికాండము 15వ మరియు 17వ అధ్యాయములో సువిదితమైన ఉల్లేఖనము మనకు లభిస్తుంది. దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనను గూర్చిన వివరము మొట్టమొదటిసారి ఆది. 15:18లో పేర్కొనబడియున్నది.

> ఆ దినమందే యెహోవా . . . అబ్రాముతో నిబంధన చేసెను (ఆది. ఆది. 15:18)

"నిబంధన చేసెను" అనే వ్యక్తీకరణము ఒక నిబంధన సంబంధము యొక్క ఆరంభమును సూచించడానికి సామాన్య రీతియై యున్నది. ఆ మీదట, అనేక సంవత్సరములు గడిచిన పిదప, దేవుడు తన నిబంధనను గోత్ర జనకునికి స్పష్టం చేశాడు. ఆది. 17:1-2లో మనము ఈ మాటలు చదువుతాము:

> నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను (ఆది. 17:1-2).

దేవుడు అబ్రాహాముతో ఆదికాండము 15వ అధ్యాయంలో చేసిన నిబంధనను, ఈ వాక్యభాగంలో "ధ్రువీకరించాడు" లేక, "స్థాపించాడు." దేవుడు అంతకు మునుపు ఆదాముతో చేసిన నిబంధనను నోవాహుతో ధ్రువీకరించిన సందర్భములో మనము ఆది. 6:18లో చూసిన పదజాలము కూడా ఇదే.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అబ్రాహాముతో చేయబడిన నిబంధన ముఖ్యమైనదై యుండినది ఎందుకనగా పరలోక సంబంధమైన ఆయన రాజ్యమును భూమి యందంతటను వ్యాపింపజేయడానికి ఇశ్రాయేలు ప్రజలు ప్రత్యేక సాధనములై యుండునట్లు అది వారిని భూమి మీద నుండిన అనేక జనాంగముల నుండి వేరుపరచినది. అబ్రాహామునకు లెక్కింపబడజాలని సంతానమును మరియు రాజ్యమును నిర్మించుటకు సొంత భూభాగమును వాగ్దానము చేయుట ద్వారా ఈ జనాంగము కొరకు ఒక దర్శనమును కల్పించుట ఈ ప్రక్రియలోని మొదటి మెట్టైయుండినది. ఈ కారణాన్నిబట్టి అబ్రాహాముతో చేయబడిన నిబంధన "వాగ్దాన నిబంధన"గా గుర్తింపబడవచ్చు. ఆది. 15:18-21లో ఇలా వ్రాయబడియున్నది:

> ఆ దినమందే యెహోవా . . . ఈ దేశమును . . . నీ సంతానమున కిచ్చియున్నానని అబ్రాముతో నిబంధన చేసెను (ఆది. 15:18-21).

ఆది. 17:2లో ఇలా వ్రాయబడియున్నది:

> నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను (ఆది. 17:2).

వాగ్దానముల సహితమైన ఈ నిబంధన దేవుని రాజ్య సంబంధులై యుండిన ఇశ్రాయేలు ప్రజలు కలిగియుండిన నిరీక్షణలన్నిటి విషయంలో ఒక శాశ్వతమైన దర్శనమును కలిగించినది.

### మోషే

ఇశ్రాయేలు గోత్రీకులు ఐగుప్తునకు వలసవెళ్లి అచ్చట బానిసత్వమును బహు ఘోరంగా అనుభవించిన తరువాత, దేవుడు వారిని జాతీయ నిబంధన, మోషేతో చేయబడిన నిబంధన అనే రెండవ దశకు తీసుకొనివచ్చాడు. మోషేతో చేయబడిన నిబంధన దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనతో బహు దగ్గరగా ముడిపడియుండి, అనేక విషయాలలో అది అబ్రాహాము నిబంధనను మరి ఎక్కువగా బలపరచినది. ఏదో ఒకటి మొత్తానికే క్రొత్తదిగా మొదలగుచుండిన విషయాన్ని మోషేయే చూడలేదు. ఇందుకు పరస్పరం విరుద్ధంగా, రాజ్యమునకు సంబంధించిన తన సొంత పనులకు ఆధారంగా, అబ్రాహాముతో చేయబడిన నిబంధనను మోషే తరచుగా విన్నవించుకొనుచుండెను. నిర్గమ. 32:13లో మోషే ఇశ్రాయేలు జనాంగము పక్షాన దేవునికి మొర్రపెట్టుచున్న విధానమును గమనించండి:

> నీ సేవకులైన అబ్రాహామును ఇస్సాకును ఇశ్రాయేలును జ్ఞాపకము చేసికొనుము. నీవు వారితో ఆకాశనక్షత్రములవలె మీ సంతానము అభివృద్ధిజేసి నేను చెప్పిన యీ సమస్తభూమిని మీ సంతానమున కిచ్చెదననియు, వారు నిరంతరము దానికి హక్కుదారులగుదురనియు వారితో నీతోడని ప్రమాణముచేసి చెప్పితివనెను (నిర్గమ. 32:13).

మోషేతో చేయబడిన జాతీయ నిబంధన అబ్రాహాముతో చేసిన నిబంధన స్థానములో చేయబడినదన్నట్టు మొత్తానికే ఒక క్రొత్త నిబంధనయై యుండలేదు. కాని విశేషంగా, అది దేవుడు

అబ్రాహాముతో చేసిన జాతీయ నిబంధనతో గల సామరస్యము మీద మరియు సామరస్యముతోను చేయబడినదై యుండెను.

దేవుడు మోషే ద్వారా ఇశ్రాయేలుతో చేసిన నిబంధనను గూర్చిన ప్రాథమిక రికార్డు మనకు నిర్గమ. 19-24 అధ్యాయాల్లో కనబడుతుంది. దేవుడు ఇశ్రాయేలీయుల పన్నెండు గోత్రములకు చెందినవారినందరిని సీనాయి పర్వతము యొద్ద సమావేశపరచినప్పుడు, ఆయన వారిని ఒక జనాంగముగా, రాజకీయపరంగా సమైక్యమైయున్న ప్రజలనుగా రూపించుచుండెను. దేవుని ప్రజలకు మోషే కాలమునకు ముందు నియమ నిబంధనలుండినప్పటికిని, ప్రతి నూతన జనాంగము వలెనే, చట్టపరమైన ఒక పద్ధతి, దేశ ప్రజల జీవితములను క్రమబద్ధం చేయడానికి నిబంధనల సముదాయము, ఈ సమయంలో ఇశ్రాయేలుకు అవసరమైయుండిన ముఖ్య విషయాలలో ఒకటై యుండెను. కాబట్టి దేశానికి మార్గదర్శక సూత్రమై యుండుటకుగాను దేవుడు ఇశ్రాయేలు ప్రజలకు పది ఆజ్ఞలను మరియు నిబంధన గ్రంథమునిచ్చాడు. ఈ కారణాన్నిబట్టి, మోషేతో చేయబడిన నిబంధన, న్యాయశాస్త్ర నిబంధన అని పిలువబడవచ్చు.

వాస్తవానికి, దేవుడు మోషేతో చేసిన నిబంధన, ఈ నిబంధనకు ఇశ్రాయేలు ప్రజలు సమ్మతించినప్పుడు, వారి నిబద్ధత దేవుని నియమమునకు బద్ధులైయుండు రూపంగా మారునట్లు సంబంధిత నియమమును ఎక్కువగా నొక్కివక్కాణించింది. నిర్గమ. 19:7-8లో ఎలా వ్రాయబడియున్నది:

> మోషే వచ్చి . . . యెహోవా తన కాజ్ఞాపించిన ఆ మాటలన్నియు వారియెదుట తెలియపరచెను. అందుకు ప్రజలందరు యెహోవా చెప్పినదంతయు చేసెద మని యేకముగా ఉత్తరమిచ్చిరి (నిర్గమ. 19:7-8).

కాబట్టి ఇశ్రాయేలు ప్రజలతో చేయబడిన రెండవ నిబంధన మోషేతో చేయబడిన నిబంధనయై యుండినదనియు, అది దేవుని నియమమును నొక్కివక్కాణించినదనియు మనమిక్కడ గమనిస్తున్నాము.

## దావీదు

ఇప్పుడు రాజైన దావీదు వారిని ఏలుచుండిన కాలములో, ఇశ్రాయేలు పూర్తిగా అభివృద్ధిచెందిన సమయంలో చేయబడిన నిబంధనను మనము చూడాల్సియున్నది.

దావీదుతో చేయబడిన నిబంధన కూడా ఒక జాతీయ నిబంధనయై యుండినది గనుక అది అంతకు మునుపు మోషేతో చేయబడిన నిబంధనతో సన్నిహిత సంబంధంగలదై యుండినది. 2 దిన. 6:16లో సొలొమోను స్పష్టంగా తెలియజేసినట్లు, దేవుడు దావీదుతో చేసిన వాగ్దానాలు మోషేతో చేయబడిన నిబంధన పట్ల ప్రదర్శింపబడిన విశ్వసనీయతపై ఆధారపడియుండినవి. అక్కడ మనం ఇలా చదువుతాము:

> నీవు నాముందర నడచినట్లుగా నీ కుమారులును తమ ప్రవర్తన కాపాడుకొని, నా ధర్మశాస్త్రముచొప్పున నడచినయెడల ఇశ్రాయేలీయుల సింహాసనముమీద కూర్చుండువాడు నా యెదుట నీకుండకపోడని నీవు నీ సేవకుడైన దావీదు అను

> నా తండ్రితో సెలవిచ్చినమాట, ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, దయచేసి నెరవేర్చుము (2 దిన. 6:16).

దావీదుతో చేయబడిన నిబంధన అంతకు మునుపు ఇశ్రాయేలు జనాంగముతో చేయబడిన నిబంధనల ఆధారంగా చేయబడింది.

దేవుడు ఈ నిబంధనను దావీదు జీవితంలో విధ్యుక్తంగా ఎప్పుడు స్థాపించాడో మనకు ఖచ్చితంగా తెలియదు, కాని దావీదుతో చేయబడిన నిబంధనలోని విషయాలను కీర్తనలు 89 సువిదితంగా విశదపరచు ఒక వాక్యభాగమైయున్నది. కీర్తనలు 89:3-4లో దేవుడు దావీదుకిచ్చిన వాగ్దానము ఈ విధంగా ఉన్నది:

> నేను ఏర్పరచుకొనినవానితో నిబంధన చేసియున్నాను,"నిత్యము నీ సంతానమును స్థిరపరచెదను, తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని" చెప్పి, నా సేవకుడైన దావీదుతో ప్రమాణము చేసియున్నాను (కీర్తనలు 89:3-4).

దావీదుతో చేయబడిన నిబంధన దాని దృష్టిని ఇశ్రాయేలు రాజత్వముపై కేంద్రీకరించినదని ఈ వాక్యభాగము సూచించుచున్నది. లేదా ఇంకా కొంచెం నిర్దిష్టంగా చెప్పుకొంటే, అతని సంతానము ఎల్లప్పుడు ఇశ్రాయేలు ప్రజలను పరిపాలించు రాజవంశమై యుండునని అది దావీదునకు వాగ్దానమిచ్చినది. దేవుని ప్రజలపై దావీదు రాజైనప్పుడు, ఇశ్రాయేలును ఆయన ఒక సామ్రాజ్యముగా చేయుట ద్వారా వారిని ఆశీర్వదించాడు, అనగా, ఆయన వారిని రాజ్యాభివృద్ధికి సంబంధించిన ఒక ఉన్నతమైన స్థాయికి తీసుకొనివెళ్లాడు. ఈ జాతీయ ఆశీర్వాదమునకు సంబంధించిన భవిష్యత్తును సాధించడానికి, రాజుల యొక్క శాశ్వతమైన పారంపర్యము, అనగా రాజవంశమును గూర్చిన సుస్థిరతను దేవుడు వాగ్దానం చేశాడు. కాబట్టి దేవుడు దావీదుతో చేసిన నిబంధనను మనము, రాజత్వమును గూర్చిన నిబంధన అని పిలువవచ్చు.

## క్రొత్త ఒడంబడిక

మనకిప్పుడు సార్వత్రిక మరియు జాతీయ నిబంధనలను గూర్చిన ఒక ప్రాథమిక అవగాహన లభించింది గనుక, దేవుని రాజ్యము యొక్క చివరి దశకు అనగా, క్రొత్త నిబంధనకు న్యాయసూత్రంగా ఉపకరించు నిబంధనను గూర్చి ఆలోచన చేద్దాము.

మనమిదిరకే తెలుసుకొనిన ఐదు నిబంధనలతోపాటు, పాత నిబంధన ప్రవక్తలు దేవుని రాజ్యము యొక్క చివరి దశలో చేయబడే ఒక క్రొత్త నిబంధనను గూర్చి తెలిపారు. ఆ నిబంధన దానికి ముందుగా చేయబడిన ఏ నిబంధన కంటెను గొప్పదై యుండునని వారు ప్రకటించారు.

ఈ క్రొత్త నిబంధన బైబిలులో అనేక చోట్ల పేర్కొనబడియున్నది, కాని యిర్మీయా 31 మరియు యెహెజ్కేలు 37 అత్యంత ప్రాముఖ్యమైన వాక్యభాగములైయున్నవి. ఈ "క్రొత్త నిబంధన"ను గూర్చి యిర్మీయా 31:31 ఇలా సెలవిస్తున్నది:

> ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు (యిర్మీయా 31:31).



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు అనేక సందర్భాలలో, ఇది సమాధానమునకు సంబంధించిన ఒక శాశ్వతమైన నిబంధనయై యున్నదని ఇదే నిబంధనను గూర్చి ప్రవక్తయైన యెహెజ్కేలు ప్రవచించాడు. యెహె. 37:26లో ఇలా వ్రాయబడియున్నది:

> నేను వారితో సమాధా నార్థమైన నిబంధన చేసెదను, అది నాకును వారికిని నిత్య నిబంధనగా ఉండును. నేను వారిని స్థిరపరచెదను, వారిని విస్తరింపజేసి వారిమధ్య నా పరిశుద్ధ స్థలమును నిత్యము ఉంచెదను (యెహె. 37:26).

క్రైస్తవులందరికి తెలిసిన విధంగా, యేసు ప్రభువు ప్రభురాత్రి భోజన సమయంలో పలికిన మాటలను పౌలు కొరింథీయులకు జ్ఞాపకం చేసినప్పుడు సమాధానార్థమైన ఈ నిత్య నిబంధన క్రీస్తునందు నెరవేరిందనే విషయాన్ని ఆయన స్పష్టంగా తెలియజెప్పడు. ప్రభువు పలికిన మాటలను పౌలు 1 కొరింథీ. 11:25లో ఇలా రచించాడు:

> ఆయన పాత్రను ఎత్తికొని యీ పాత్ర నా రక్తమువలననైన క్రొత్తనిబంధన; మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్లనన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడని చెప్పెను (1 కొరింథీ. 11:25).

క్రీస్తునందలి ఈ క్రొత్త నిబంధన ద్వారా, దేవుడు తన రాజ్యముపై దాని కడపటి దశలో న్యాయపాలన చేయుచున్నాడు, దీనిని మనము క్రొత్త నిబంధన యుగమని పిలుస్తున్నాము. దేవుడు ప్రాచీన కాలములో స్థాపించి ఇశ్రాయేలు జనాంగము ద్వారా బలపరచినవి అనగా, తన రాజ్యమునకు సంబంధించిన లక్ష్యములను సాధించునట్లు ఆయన తన ప్రజలను పరిపాలించడానికి ఒక న్యాయసూత్రంగా ఉపకరించడానికి క్రొత్త నిబంధన రూపొందించబడింది. ఈ హేతువునుబట్టియే, ఇది నెరవేర్పు నిబంధన అని ఉత్తమంగా పరిగణింపబడుతున్నది.

నెరవేర్పు సంబంధమైన ఈ నిబంధన దేవుడు తన ప్రజల దేశబహిష్కరణను అంతంచేసి తన రాజ్యమును భూదిగంతముల వరకు విస్తరింపజేసిన తరుణంలో వారిని నియంత్రించడానికి ఉద్దేశింపబడింది. క్రొత్త నిబంధన దేవుడు తన ప్రజలను క్షమింపబడి, మరియు విమోచింపబడి, ఆయనను తప్పకుండా సేవించు పూర్తి అధికారమియ్యబడిన జాతిగా రూపాంతరము చెందించు నిబద్ధతగలదైయున్నది. ప్రవక్తయైన యిర్మీయా ఈ రూపాంతరమును యిర్మీయా 31:31-34లో వర్ణిస్తున్న విధానాన్ని గమనించండి:

> ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారి తోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇదే యెహోవా వాక్కు. . . ఈ దినములైన తరువాత నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను చేయబోవు నిబంధన యిదే, వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయముమీద దాని వ్రాసెదను; నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు. వారు మరి ఎన్నడును యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు; నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను గనుక అల్పులేమి

**ఘనులేమి అందరును నన్నెరుగుదురు; ఇదేయెహోవా వాక్కు (యిర్మీయా 31:31-34).**

గనుక మనము దీనికి ముందటి పాఠంలో నేర్చుకొనినట్లు, దేవుని రాజ్యము యొక్క రాకడకు సంబంధించిన చివరి స్థితి మూడు దశలలో చోటుచేసుకొంటుంది. క్రీస్తు యొక్క ఇహలోక పరిచర్య మరియు ఆయన అపొస్తలులు చేసిన పనుల ద్వారా దానికి ప్రారంభోత్సవము గావింపబడింది. అది ఇప్పుడు మన కాలములో కొనసాగుచున్నది, మరియు సమస్తము సమాప్తమయ్యే తరుణంలో క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు అది దాని పరిపూర్ణ స్థితికి చేరుకొంటుంది. క్రొత్త నిబంధనను దేవుడు స్థాపించిన విధానాన్ని అర్థం చేసుకోడానికి, రాజ్యమును గూర్చిన క్రొత్త నిబంధనలోని ఈ మూడు దశలను జ్ఞాపకం చేసుకొనడం అవశ్యకమైయున్నది.

వేర్వేరు విధానములలో, క్రొత్త నిబంధన యొక్క పరిణామాలు సహితం మూడు దశలలో చోటుచేసుకొనుచున్నవి. క్రీస్తు మొదటిసారి వచ్చినప్పుడు, క్రొత్త నిబంధన కలుగజేసిన రూపాంతరీకరణములు వాటి ప్రభావాన్ని చూపించడం మొదలయ్యింది. క్రైస్తవ సంఘ చరిత్ర యందంతటను అవి కొనసాగుచునే యున్నవి. కాని క్రొత్త నిబంధన యొక్క కడపటి వాస్తవము క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుంది. ఆ దినము వచ్చినప్పుడు, క్రొత్త నిబంధన దేవుని నిబంధనలకు సంబంధించిన చరిత్ర అంతటి పూర్తి నెరవేర్పవుతుంది. ఆదాము, నోవహు, అబ్రాహాము, మోషే మరియు దావీదుతో చేయబడిన నిబంధన నియంత్రణల వెనుక నున్న దేవుని సంకల్పములను సిద్ధింపజేస్తుంది.

దేవుడు చరిత్ర యందంతటను తన రాజ్యమును న్యాయపాలన చేయడానికి నిబంధనలు సాధనములై యున్నవని తెలుసుకొనిన తరువాత, ఇక మూడవ అంశాన్ని చూద్దాము: నిబంధనల చైతన్య విజ్ఞానము. దేవునికి మరియు ఆయన ప్రజలకు మధ్య పరస్పరము ప్రభావము చూపిన పనులను ఒక్కొక్క నిబంధన ఎలా నియంత్రించింది?

## నిబంధనల పరిణామశీలములు

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకమునుపు, ఒక ముఖ్య విషయాన్ని మనము చెప్పుకొనవలసియున్నది. అదేమనగా, దేవుడు తన నిబంధనల విషయంలో లాంఛనప్రాయంగా ప్రవేశించిన లేక వాటిని ధ్రువీకరించిన క్షణాలతో కొన్ని వాక్యభాగాలు ఎక్కువ ప్రత్యక్షంగా వ్యవహరిస్తాయి మరియు ఈ వాక్యభాగాలు ఒక్కొక్క నిబంధనను గూర్చిన నిర్దిష్టమైన వక్కాణింపుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తాయి. కాని ఈ వక్కాణింపులను మించినవైయున్న, నిబంధన జీవితమునకు సంబంధించిన పరిణామశీలములను గూర్చి యింకా ఎక్కువ నేర్చుకొనవచ్చు.

ఆదాముతో చేయబడిన నిబంధన లోకము పుట్టినప్పుడు స్థాపింపబడిన కొన్ని ఆధారభూతమైన నమూనాలను ఉద్ఘాటించినది. నోవహుతో చేయబడిన నిబంధన ప్రకృతి యొక్క సుస్థిరతను ఉద్ఘాటించినది. అబ్రాహాముతో చేయబడిన నిబంధన దేవుని వాగ్దానమును త్వరితం చేసినది. మోషేతో చేయబడిన నిబంధన దేవుని ధర్మశాస్త్రమును ఉద్ఘాటించినది. దావీదుతో చేయబడిన నిబంధన దావీదుకు

సంబంధించిన రాజవంశమును దేవుడు ప్రత్యేకించి ఏర్పరచుకొనిన రాజత్వముగల కుటుంబమని ప్రముఖంగా ప్రకటించినది. మరియు క్రొత్త నిబంధన నెరవేర్పును ఉద్ఘాటించినది. కాని ఈ ఉద్ఘాటన నిబంధన జీవితమును గూర్చి సమగ్రమైన వర్ణనలు కావు; అవి కేవలము కొన్ని ప్రధానాంశములను తెలియజేయవచ్చు. నిబంధన జీవితము యొక్క పరిణామశీలములను గూర్చిన నిండైన దృశ్యమును చూడాలంటే, దేవునితో చేయబడిన నిబంధన జీవితము పేర్కొనబడిన ఈ ఉద్ఘాటనల కంటె ఎంతో ఎక్కువ విషయం కలిసియున్నదని మనము గుర్తించాలి.

ఆదాముతో చేయబడిన నిబంధననుబట్టి దేవునితో ఉండిన సంబంధం కేవలము మూలాధారమైన విషయాలను గూర్చినదై యుండలేదు. నోవహు కాలంలో, మానవజాతి మరియు దేవునికి మధ్య ఉండిన పరస్పర ప్రభావం ప్రకృతి సుస్థిరతను మించినదై యుండినది. అబ్రాహాము కాలములో దేవునితో ఉండిన సంబంధం వాగ్దానము కంటె ఎన్నో ఎక్కువ విషయాలకు అవసరం కల్పించినది. మోషే శకమును దేవుడు తన ధర్మశాస్త్రమును దృష్టిలో ఉంచుకొనిన దానిని మించి నియంత్రించాడు. దావీదు శకములో, దావీదు యొక్క రాజవంశమును మించిన దృష్టికోణంతో దేవుడు తన ప్రజలతో దగ్గర సంబంధం కలిగియుండెను. క్రొత్త నిబంధనలో దేవునితో కూడా నుండు జీవితం దాని నెరవేర్పు సూచించు ఉద్ఘాటన కంటె ఎక్కువ సంక్లిష్టమైనది.

నిబంధన జీవితమును మనము అన్వేషిస్తుండగా, దైవికమైన నిబంధనలన్నియు ఒకే ప్రాథమిక ఏర్పాటును, పశ్చిమ ఆసియాలోని సుజెరైన్-వస్సల్ ట్రీటీస్ లో మనమిదివరకే చూచిన మూడింతల నిర్మాణమును అనుసరించుచున్నవనే విషయాన్ని మనము తెలుసుకొంటాము. దేవునితో గల నిబంధనలో జీవించుటను గూర్చిన పరిణామశీలకములు దేవుని ఔదార్యమును, మానవుల రాజభక్తి యొక్క అవసరతను, మరియు మానవులు ప్రదర్శించిన రాజభక్తి మరియు రాజద్రోహము యొక్క పర్యవసానములను ఎల్లప్పుడు కలిగియుండినవి.

పాత నిబంధన యొక్క పరిణామశీలకములను విప్పడానికి, ప్రతి ఒక్క పాత నిబంధనలో ఈ మూడు అంశములు ఎలా కనబడుతున్నాయో మనము చూస్తాము. మొదటిగా, మనము ప్రాచీన సార్వత్రిక నిబంధనలను చూస్తాము. రెండవదిగా, దేవుడు పాత నిబంధన ఇశ్రాయేలుతో చేసిన జాతీయ నిబంధనలలో ఈ పరిణామశీలకములను మనము చూస్తాము. మరియు మూడవదిగా, ఈ పరిణామశీలకములు క్రీస్తునందలి క్రొత్త నిబంధనలో నివేదింపబడిన విధానమును మనము చూస్తాము. మొదటిగా, ప్రాచీన సార్వత్రిక నిబంధనలను చూద్దాము.

## సార్వత్రిక నిబంధనలు

ప్రాచీన చరిత్ర కాలములో దేవుడు అదాముతో మూలాధారములను గూర్చిన నిబంధనను, మరియు నోవహుతో స్వాభావిక సుస్థిరతను గూర్చిన నిబంధనను స్థాపించాడు. కాని ఈ నిబంధనల క్రింద కొనసాగిన జీవితం విస్తృతమైన శ్రేణులు గల విషయాలు కూడా చేరినదైయుండినది, మరియు ఈ విషయాలను దేవుని ఔదార్యము, మానవ రాజభక్తి, మరియు మానవుల రాజభక్తి మరియు రాజద్రోహమునకు సంబంధించిన పర్యవసానములను అంశముల క్రింద ఎర్రని అక్షరములతో క్రోడీకరించవచ్చు. ప్రాచీన కాలమునాటి ఒక్కొక్క నిబంధన విషయంలో ఇది ఎలా వాస్తవమో, మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

క్లుప్తంగా తెలుసుకుందాము — మొదటిగా, ఆదాముతో చేయబడిన నిబంధన, ఆ తరువాత నోవహుతో చేయబడిన నిబంధనను చూద్దాము.

### ఆదాము

మొట్టమొదటిగా, తొలి స్త్రీ మరియు పురుషుని పట్ల, వారు పాపము చేయక మునుపే, దేవుడు ఎంతో ఔదార్యమును కనుపరచాడు. ఆయన మానవాళి నిమిత్తం, అల్లకల్లోలంగా ఉండిన పరిస్థితిలో నుండి తీసి చూడముచ్చటైన మరియు వినసొంపైన క్రమములో లోకమును సిద్ధం చేశాడు. ఆయన వైభవోపేతమైన పరదైసును రూపొందించి ఆదామును మరియు హవ్వను అక్కడ ఉంచి, వారికి సకల ప్రత్యేకాధికారములనిచ్చాడు. దయగల ఈ కార్యములు దేవుడు మానవ జాతితో చేసిన మొదటి నిబంధన ఏర్పాటుకు మార్గమును సిద్ధంచేశాయి.

రెండవ స్థానంలో, ఆదాముతో చేయబడిన నిబంధన కూడా మానవుల నుండి విశ్వాసపాత్రమును కోరినది. ఆదాము మరియు హవ్వ ఆయన పోలికలుగా ఆయనను సేవించవలెనని కోరుటతోపాటు, మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షముతో దేవుడు వారి వాగ్దానపాలనను పరీక్షించాడు. ఆది. 2:16-17లో ఆయన వారికి ఈలాగు ఆజ్ఞాపించాడు:

> **ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు (ఆది. 2:16-17).**

ఆదాముతో చేయబడిన నిబంధన కాలములోని నిబంధన జీవితము నిమిత్తం మానవ స్వామిభక్తి సాక్షాత్తుగా అగత్యమైయుండినది.

మూడవ స్థానంలో, ఆదాము మరియు హవ్వ ప్రదర్శించిన రాజభక్తి మరియు రాజవిద్రోహమును గూర్చిన పర్యవసానములుండినవి. వారు రాజవిద్రోహులై నిషేధింపబడిన ఫలమును తినిన యెడల దాని పర్యవసానములను అనుభవించాల్సి ఉంటుందని దేవుడు ఆదాము మరియు హవ్వకు సుస్పష్టంగా తెలియజెప్పడు. ఆది. 2:17లో దేవుడు ఆదాము మరియు హవ్వకు ఇలా సెలవిచ్చాడు:

> **నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు (ఆది. 2:17).**

దాని అంతర్భావాన్నిబట్టి, ఆదాము మరియు హవ్వ ఈ పరీక్షలో నెగ్గి, దేవుని సేవిస్తూ ఆయన రాజ్యమును వ్యాపింప జేసియుండినట్లయితే, వారు బహు గొప్పగా ఆశీర్వదింపబడినవారై యుందురు.

కాబట్టి, దేవుడు చేసిన నిబంధననుబట్టి ఆదాము దేవునితో కలిగియుండిన నిబంధన సంబంధంలో రాజభక్తి మరియు రాజవిద్రోహమునకు సంబంధించిన పర్యవసానములు సహితం చేరియుండినవి. ఆదాము మరియు హవ్వ విషయంలో ఏదేది వాస్తవమై యుండినదో అది వారి సంతానము విషయంలో కూడా వాస్తవమైనదై యుండినది. దేవునితో కూడా కొనసాగుచుండిన జీవితంలో దేవుని ఔదార్యము, మానవ స్వామిభక్తి, మరియు సంబంధిత పర్యవసానములు కలిసియుండినవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

### నోవహు

దేవుడు ఆదాముతో చేసిన నిబంధనతోపాటు, ఈ మూడు నిబంధన పరిణామశీలకముల విషయంలో ఆయన నోవహు మరియు అతని సంతానముతో సహితం సంబంధంగలవాడై యుండెను. మొదటిగా, దేవుని ఔదార్యము నోవహుతో చేయబడిన నిబంధనకు మార్గమును సిద్ధం చేసినది. దేవుడు తన నీతిమంతమైన న్యాయము చొప్పున మానవ జాతిని నాశనము చేయాలని నిశ్చయంగా తీర్మానించుకొనినప్పుడు, నోవహును మరియు అతని కుటుంబమును రక్షించాలని కూడా ఆయన తీర్మానించుకొన్నాడు. ఆది. 6:8లో ఇలా వ్రాయబడియున్నది:

> **అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను (ఆది. 6:8).**

దేవుడు నోవహు మరియు అతని కుటుంబము పట్ల ఎంతో దయను ప్రదర్శించాడు.

రెండవదిగా, నోవహు దేవుని యెడల స్వామిభక్తిని చూపించాలని ఆయన ఆశించాడు. అతడు ఓడను నిర్మించి సకల జంతువులను పోగుచేయాలని ఆజ్ఞాపించాడు. నోవహుతో చేయబడిన నిబంధనతో, అతనికియ్యబడిన బాధ్యత ఎంత దగ్గరి సంబంధం గలదైయున్నదో ఆది. 6:18-19లో గమనించండి. అక్కడ ఇలా చదువుతాము:

> **అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును . . . ఆ ఓడలో ప్రవేశింపవలెను. మరియు నీతోకూడ వాటిని బ్రదికించి యుంచుకొనుటకు సమస్త జీవులలో, అనగా సమస్త శరీరులయొక్క ప్రతి జాతిలోనివి రెండేసి చొప్పున నీవు ఓడలోనికి తేవలెను; వాటిలో మగదియు ఆడుదియు నుండవలెను (ఆది. 6:18-19).**

నోవహు తన కుటుంబముతో కూడా ఓడలోనికి ప్రవేశించి, అతనితో కూడా జంతువులను తీసికొనివచ్చి వాటిని బ్రతికించి యుంచుకొనాల్సిన బాధ్యతగలవాడై యుండెను. జలప్రళయం తరువాత కూడా, మానవజాతి దేవుని స్వరూపముగా వహించాల్సిన పాత్రను నెరవేర్చాల్సిన బాధ్యతను నోవహు చేపట్టాలని దేవుడుపునరుద్ఘాటించాడు. ఇతర విషయాలతోపాటు, ఆది. 9:7లో ఆయన ఇలా సెలవిచ్చాడు:

> **మీరు ఫలించి అభివృద్ధి నొందుడి; మీరు భూమిమీద సమృద్ధిగా సంతానము కని విస్తరించుడని వారితో చెప్పెను (ఆది. 9:7).**

ప్రకృతి సుస్థిరతను గూర్చిన వాగ్దానముపై నున్న నోవహుతో చేయబడిన నిబంధన యొక్క ఉద్ఘాటన నోవహు మరియు ఆయన వారికి ప్రతినిధియై యుండినవారందరు దేవుని యెడల స్వామిభక్తిగలవారై యుండాల్సిన అవసరతను తొలగించలేదు.

మూడవదిగా, నోవహు కాలములో మానవులు ప్రదర్శించిన రాజభక్తి మరియు రాజవిద్రోహమునకు తగిన పర్యవసానములుండినవి. నోవహు తానే దేవుని యెడల విశ్వాసపాత్రమైనవాడై యుండెను. కాబట్టి, జలప్రళయం తరువాత అతడర్పించిన అర్పణను బట్టి దేవుడు సంతోషించి సుస్థిరమైన లోకమునిచ్చి అతనిని ఆశీర్వదించాడు. ఆది. 8:20-21లో ఇలా వ్రాయబడియున్నది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువులన్నిటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలి అర్పించెను. అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను. ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను (ఆది. 8:20-21).

దేవుడిలా సెలవిచ్చినప్పటికిని, ఆయనకు విరోధంగా చేయబడు తిరుగుబాటు తీవ్రముగా శాపగ్రస్తమైన పర్యవసానములను కలిగియుండుననే విషయాన్ని కూడా ఆయన స్పష్టంగా తెలియజెప్పడు. ఉదాహరణకు, ఆది. 9:6లో, నరహత్య చేయువారి మీదికి వచ్చు శాపమును దేవుడు ఇలా సెలవిచ్చాడు:

> నరుని రక్తము చిందించువాని రక్తము, నరుని వలననే చిందింపబడును (ఆది. 9:6).

నిబంధన జీవితమునకు సంబంధించిన మూడు పరిణామశీలకములు నోవహు సంతానము వరకు కూడా కొనసాగినవి.

## జాతీయ నిబంధనలు

ప్రాచీన సార్వత్రిక నిబంధనల విషయంలో ఏది వాస్తవమై యుండెనో అది దేవుడు ఇశ్రాయేలుతో చేసిన జాతీయ నిబంధనల విషయంలో కూడా వాస్తవమైనదై యుండెను. అబ్రాహాముతో చేయబడిన నిబంధన వాగ్దానమును ఉద్ఘాటించింది, మోషేతో చేయబడిన నిబంధన ధర్మశాస్త్రమును ప్రముఖంగా ప్రకటించింది, మరియు దావీదుతో చేయబడిన నిబంధన దావీదు ఇంటివారి శాశ్వతమైన రాజవంశమును త్వరితం చేస్తూ, ఇవన్నియు సుజెరెన్-వస్సల్ ట్రీటీస్ నమూనాను అనుసరించాయి. దైవికమైన నిబంధనలను గూర్చిన ఈ మూడు దశలలో, ప్రతి ఒక్క దానిలోను ఔదార్యపు పరిణామశీలకములు, మానవుల రాజభక్తి మరియు పర్యవసానములుండినవి. ఈ నిబంధనలలో ప్రతి ఒక్క దానిని అవి చోటుచేసుకొనుచున్న వరుసక్రమంలో మనము మరొక పర్యాయం చూద్దాము: మొదట అబ్రాహాముతో, రెండవదిగా మోషేతో, మరియు మూడవదిగా దావీదుతో చేయబడిన నిబంధన.

### అబ్రాహాము

అబ్రాహాముతో చేయబడిన నిబంధన ఇశ్రాయేలు ప్రజల వంశము మరియు వారి కొరకైన భూభాగమును గూర్చిన వాగ్దానములను ఉద్ఘాటించినది, కాని ఈ మూడు నిబంధనల పరిణామశీలకములు ఈ సమయంలో అమలుచేయబడుచుండినవి. మొదటిదిగా, దేవుడు అబ్రాహాము యెడల ఎంతో ఔదార్యమును ప్రదర్శించాడు. ఉదాహరణకు, దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనకు అనేక సంవత్సరముల క్రితం ఆయన అబ్రాహామును మొదటిసారి పిలిచినప్పుడు, దేవుడు అబ్రాహాము పట్ల గొప్ప అనుగ్రహమును ప్రదర్శించాడు. ఆది. 12:2లో దేవుడు సెలవిచ్చిన మాటలు గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నిన్ను గొప్ప జనముగా చేసి నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును, నీవు ఆశీర్వాదముగా నుందువు (ఆది. 12:2).

అబ్రాహాము జీవితకాలమందంతటను దేవుడు పితరునికి కనికరమును చూపాడు, అతని పాపమును క్షమించాడు, అతని నీతిమంతునిగా పరిగణించాడు, అతనికి ఎదురైన ఆపదలన్నిటిలో అతనిని కాపాడాడు.

రెండవదిగా, ఈ మూలపురుషుని రాజభక్తిని కూడా దేవుడు కోరాడు. ఉదాహరణకు, దేవుడు మొదటిసారి అబ్రాహామును పిలిచినప్పుడు కూడా, అబ్రాహాము ఆయనకు విధేయుడు కావాలని దేవుడాశించాడు. ఆది. 12:1లో దేవుడు అబ్రాహామునకు ఇలా అజ్ఞాపిస్తున్నాడు:

> నీవు లేచి నీ దేశమునుండియు నీ బంధువుల యొద్దనుండియు నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము (ఆది. 12:1).

అబ్రాహాము తన స్వదేశాన్ని, తన కుటుంబాన్ని విడిచిపెట్టి అతడు ఇదివరకెన్నడును చూడని దేశానికి వెళ్లాలని దేవుడు కోరాడు. ఆది. 17:1-2లో, దేవుడు అబ్రాహాముతో నిబంధన చేసి దానిని ధ్రువీకరించినప్పుడు, అబ్రాహాము దేవుని పట్ల స్వామిభక్తిని ప్రదర్శించాల్సి ఉంటుందని దేవుడతనికి ఎలా జ్ఞాపకంచేస్తున్నాడో వినండి:

> నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము. నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను (ఆది. 17:1-2).

అనేక మంది క్రైస్తవులు ఈ విషయాన్ని గమనించక పోయినప్పటికిని, దేవుడు చేసిన నిబంధననుబట్టి అబ్రాహాము దేవునితో కలిగియుండిన సంబంధం పూర్తిగా వాగ్దానంతో కూడినది కాదు. పాత నిబంధనలో ఉన్న ఇతర ఒడంబడికలన్నిటి వలెనే, అబ్రాహాము దేవుని యెడల స్వామిభక్తి ప్రదర్శించాలని దేవుడు కోరాడు.

మూడవదిగా, అబ్రాహాము ప్రదర్శించు స్వామిభక్తికి లేదా స్వామిద్రోహమునకు తగిన పర్యవసానములుండినవనే విషయాన్ని కూడా దేవుడు స్పష్టంగా తెలిపాడు. అబ్రాహాము అనువర్తించినట్లయితే, 2వ వచనంలో తెలుపబడిన ఆశీర్వాదములపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, ఆది. 17:1-2లో అబ్రాహాము నమ్మకస్తుడై యుండాలని దేవుడు కోరుతున్నాడను విషయాన్ని మరొక పర్యాయం గమనించండి:

> నేను సర్వశక్తిగల దేవుడను; నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము (ఆది. 17:1-2).

తరువాత 2వ వచనములో ఇలా సెలవిస్తున్నాడు:

> నాకును నీకును మధ్య నా నిబంధనను నియమించి నిన్ను అత్యధికముగా అభివృద్ధి పొందించెదనని అతనితో చెప్పెను (ఆది. 17:2).

అబ్రాహాము యొక్క సంతానాభివృద్ధి అతడు ప్రదర్శించు స్వామిభక్తి ప్రకారమైన పర్యవసానమై యుంటుందని దేవుడు సువిదితంగా ప్రకటించాడు. అదే ప్రకారంగా, స్వామిద్రోహమునుబట్టి తీవ్రమైన శాపములను ఎదుర్కొనవలసి యుంటుందని కూడా దేవుడు సెలవిచ్చాడు. ఆది. 17:10-14లో దేవుడు అబ్రాహామునకు ఏమని సెలవిచ్చాడో వినండి:

> నాకును నీకును నీ తరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా మీలో ప్రతి మగవాడును సున్నతి పొంద వలెను . . . సున్నతి పొందని మగవాడు, అనగా ఎవని గోప్యాంగచర్మమున సున్నతి చేయబడదో అట్టివాడు తన జనులలోనుండి కొట్టి వేయబడును. వాడు నా నిబంధనను మీరియున్నాడు (ఆది. 17:10-14).

నిబంధన స్వామిభక్తికి సమర్పణకు చిహ్నంగా దేవుడు సున్నతిని కోరాడు, కాబట్టి ఇశ్రాయేలు పురుషులలో సున్నతి పొందని ప్రతివాడు ఆయన ప్రజల నుండి వెలివేయబడు శాపమును అనుభవిస్తాడు, మరియు నిబంధన జీవితములోని ఆశీర్వాదముల నుండి తప్పించబడతాడు. అబ్రాహామునకు దగ్గర సంబంధమున్నట్టు కనబడుతున్న ఈ మూడు నిబంధన పరిణామశీలకములును అబ్రాహాము మొదలు మోషేతో చేయబడిన నిబంధన వరకుండిన దేవుని ప్రజల జీవితాలను నియంత్రించాయి.

## మోషే

ఇశ్రాయేలు ప్రజలతో చేయబడిన రెండవ నిబంధన మోషేతో చేయబడిన నిబంధనయై యుండెను. మనము తెలిసికొన్నట్టుగా, ఈ నిబంధన దేవుని ధర్మశాస్త్రమును నొక్కివక్కాణించినది ఎందుకనగా దేవుడు ఇశ్రాయేలీయుల గోత్రములను సమైక్యము గావింపబడిన ఒక జనాంగముగా ఏర్పాటు చేయుచుండిన సమయంలో అది స్థాపింపబడినది. కాని దేవుడు మోషేతో చేసిన నిబంధన సమయంలోని జీవిత కాలములో ఇతర నిబంధన పరిణామశీలకములు లేకుండినవని అనుకొనడం ఒక భీకరమైన పొరపాటవుతుంది. మోషేతో చేయబడిన నిబంధనలోగల నిబంధన పరిణామ శీలకములన్నిటి ఉనికిని తేటపరచడానికి, ఆ నిబంధన యొక్క ప్రధానాంశమును, పది ఆజ్ఞలను మనము క్లుప్తంగా చూద్దాము.

దేవుని నియమములకు ముందుగా వచ్చుచున్న ప్రస్తావనలోని పది ఆజ్ఞలలో దైవికమైన ఔదార్యము స్పష్టంగా కనబడుతున్నది. నిర్గమ 20:2లో, పది ఆజ్ఞలు ఈ విధంగా ఆరంభమవుతున్నాయనే విషయాన్ని మీరు జ్ఞాపకానికి తెచ్చుకొనవచ్చు:

> నీ దేవుడైన యెహోవాను నేనే, నేను దాసుల గృహమైన ఐగుప్తు దేశములో నుండి నిన్ను వెలుపలికి రప్పించితిని (నిర్గమ. 20:2).

మోషేతో చేయబడిన నిబంధన క్రియలకు సంబంధించిన నిబంధన కాదు; అది కనికరము మరియు కృపతో కూడిన నిబంధనయై యుండినది. అయినా గాని, దేవుని ప్రజలు దేవుని యెడల స్వామిభక్తిగలవారై యుండవలెనని దేవుడు కోరాడను విషయాన్ని పది ఆజ్ఞలు సుస్పష్టంగా తెలియజేయుచున్నవి. మొట్ట మొదటి ఆజ్ఞ, నిర్గమ. 20:3లో ఈ క్రింది విధంగా ఉన్నది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు (నిర్గమ. 20:3).

దైవసంబంధమైన కృప మానవుల స్వామిభక్తికి పరస్పరం విరుద్ధమైనదై యుండలేదు; దానికి బదులుగా, అది నమ్మకత్వము కోరబడిన విషయాలకు మద్దతిస్తూ తదనుగుణంగా నడిపించినది. దీనిని మించి నిర్గమ. 20:4-6లో, పది ఆజ్ఞలు స్వామిభక్తి మరియు స్వామి ద్రోహము యొక్క పర్యవసానములను తెలుపుచున్నవి.

> . . . దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు. ఏలయనగా నీ దేవుడనైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీదికి రప్పించుచు నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించువాడనై యున్నాను (నిర్గమ. 20:4-6).

పది ఆజ్ఞలలో కనబడు నిబంధన పరిణామశీలకములు మోషే దినములు మొదలుకొని దావీదుతో చేయబడిన తరువాత నిబంధన వరకు కొనసాగిన జీవితమంతటికి వర్తించుచున్నవి.

### దావీదు

పాత నిబంధన ఇశ్రాయేలుతో చేయబడిన చివరి నిబంధన, దావీదుతో చేయబడిన నిబంధన, ఇశ్రాయేలును పరిపాలించడానికి దేవుడు దావీదు సంతానమును శాశ్వత వంశముగా స్థాపించుచున్నాడను విషయాన్ని ఉద్ఘాటించినవి. అట్లయినప్పటికిని, మనము బృహత్ దృశ్యాన్ని చూచినప్పుడు, ఇశ్రాయేలు ప్రజలకియ్యబడిన రాజత్వపు వరము దైవసంబంధమైన ఔదార్యము, మానవ స్వామిభక్తి మరియు సంబంధిత పర్యవసానముల సందర్భములో వచ్చినదనే విషయం కూడా విదితమవుతున్నది.

దేవుడు దావీదుతో చేసిన నిబంధనను గూర్చి కీర్తనలు 89:3-4 వ్యాఖ్యానించుచున్న విధానాన్ని గమనించండి:

> నేను ఏర్పరచుకొనినవానితో నిబంధన చేసియున్నాను,"నిత్యము నీ సంతానమును స్థిరపరచెదను, తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని" చెప్పి, నా సేవకుడైన దావీదుతో ప్రమాణము చేసియున్నాను (కీర్తనలు 89:3-4).

ఈ వచనములు దేవుడు దావీదునకు చూపిన ఔదార్యమును ప్రతిబింబిస్తున్నాయి. ఆయన దావీదును ఏర్పరచుకొని అతనిని మరియు అతని సంతతివారిని, ఇశ్రాయేలీయులనేలు శాశ్వత రాజవంశముగా స్థిరపరచాడు. అయితే దేవుడు స్వామిభక్తి సహితం కోరుచు, స్వామిద్రోహానికి తగిన పర్యవసానములుంటాయని బెదిరించాడు. కీర్తనలు 89:30-32 గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> అతని కుమారులు నా ధర్మశాస్త్రము విడిచి నా న్యాయవిధుల నాచరింపనియెడల . . . నేను వారి తిరుగుబాటునకు దండముతోను వారి దోషమునకు దెబ్బలతోను వారిని శిక్షించెదను (కీర్తనలు 89:30-32).

దావీదు కుమారులు దేవుని నియమములను విడిచిపెట్టిన యెడల, వారు తీవ్రంగా శిక్షింపబడుదురు. మరొక ప్రక్క దేవుని యెడల విశ్వసనీయులైయుండు దావీదు కుమారుల మీదికి గొప్ప ఆశీర్వాదములు వచ్చును. దావీదు దినము మొదలుకొని పాత నిబంధన ముగియు వరకున్న ఇశ్రాయేలీయుల చరిత్రను మనము చదివినప్పుడు, ఈ పరిణామశీలకములు నిబంధన జీవితమును చిత్రీకరించుచునే యుండినవను విషయం స్పష్టమవుతుంది. కాబట్టి ఈ మూడు నిబంధనల పరిణామశీలకములు పాత నిబంధన ఇశ్రాయేలు గడిపిన ప్రతి ఒక్క నిబంధన కాలములో కనబడుతున్నవి.

సార్వత్రిక మరియు జాతీయ నిబంధనలలోని జీవితమునకు సంబంధించిన పరిణామశీలకములను మనస్సులో ఉంచుకొనుటతో, మనమిప్పుడు ఒక నూతన ఒడంబడికను, అనగా నెరవేర్పునకు సంబంధించిన ఒడంబడిక గూర్చి తెలుసుకోడానికి సిద్ధంగా ఉన్నామని అర్థం.

## క్రొత్త ఒడంబడిక

పాత నిబంధన ఒడంబడికల ద్వారా నిర్వహింపబడిన దేవుని రాజ్యము యొక్క భవితవ్యము క్రొత్త నిబంధనను స్థాపించడములో క్రీస్తు చేసిన కార్యము ద్వారా దాని శిఖరాగ్రమునకు చేరుకొన్నది. అదే ప్రకారంగా, దైవసంబంధమైన ఇతర ఒడంబడికలన్నిటి వలెనే, బైబిలు సంబంధమైన ఒడంబడికలను గూర్చిన ప్రాథమిక పరిణామశీలకములు క్రీస్తునందలి క్రొత్త నిబంధనలో స్పష్టమగుచున్నవి. మొట్టమొదటిదిగా, క్రొత్త నిబంధనలో దైవసంబంధమైన ఔదార్యము చేరియున్నది. దేవుడు క్రొత్త నిబంధనను స్థిరపరచుచుండిన సందర్భములో ఆయన దేశబహిష్కృతులైన తన ప్రజలకు గొప్ప కనికరమును చూపించునని వాగ్దానం చేశాడు. యిర్మీయా 31:34లో ఈ క్రింది మాటలు వ్రాయబడియున్నవి:

> నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇకనెన్నడును జ్ఞాపకము చేసికొనను (యిర్మీయా 31:34).

ఈ విధంగా మరియు అనేకమైన విధానాలలో దేవుని కృపాకనికరమును క్రొత్త నిబంధన స్పష్టంగా ప్రదర్శించుచున్నది.

అదే సమయంలో, క్రొత్త నిబంధనలో మానవ స్వామిభక్తి సహితం ఒక అంశమైయున్నది. దేవుడు తన నియమములను రద్దుచేయునని వాగ్దానం చేయడం లేదు, గనుక అట్టి నియమములకు లోబడకుండా ఆయన ఎవరినైనను మినహాయించడు. అందుకు పరస్పరం విరుద్ధంగా ఆయన స్వామిభక్తిని కోరుతున్నాడు. అయితే దేవుడు యిర్మీయా 31:33లో ఈ క్రింది విధంగా కూడా వాగ్దానం చేయుచున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> వారి మనస్సులలో నా ధర్మవిధి ఉంచెదను, వారి హృదయము మీద దాని వ్రాసెదను (యిర్మీయా 31:33).

దేవుని ప్రజలు చిత్తశుద్ధితో ఆయనకు లోబడునట్లు వారు ఆయన ధర్మశాస్త్రమును ప్రేమించే హృదయం ఆయన వారికిచ్చునని ఈ వచనము తెలియజేయుచున్నది.

చివరిగా, స్వామిభక్తిని ప్రదర్శించడం ద్వారా కలుగు పరిణామములు కూడా స్పష్టంగా తెలియుచున్నవి. ఇంకా, యిర్మీయా 31:34లో ఈ క్రింది మాటలు వ్రాయబడియున్నవి:

> నేను వారికి దేవుడనై యుందును, వారు నాకు జనులగుదురు (యిర్మీయా 31:34).

దేవుని ప్రజలు ఈ నిబంధన విధులను గైకొందురు గనుక ఆయన తన ప్రజలపై గొప్ప దీవెనలు కుమ్మరించునని ఈ సూత్రము అభయమిచ్చినది.

ఇప్పుడు, క్రొత్త నిబంధన క్రీస్తునందలి దేవుని రాజ్యమును గూర్చిన కడపటి దశ యొక్క నమూనాను అనుసరిస్తూ, మూడు దశలలో అమలులోనికి వచ్చుచున్నదని మనము ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకోవాలి. క్రీస్తు మరియు ఆయన అపొస్తలులు మొదటిసారి వచ్చినప్పుడు క్రొత్త ఒడంబడికకు ప్రారంభోత్సవం గావింపబడింది. సంఘ చరిత్రయందంతటను క్రొత్త ఒడంబడిక సంఘములో పనిచేయుచుండు క్రీస్తు శక్తి ద్వారా వివిధ రీతులలో ఫలప్రదమగుచునే యుంటుంది. మరియు యుగసమాప్తియందు క్రీస్తు మహిమలో తిరిగి వచ్చినప్పుడు క్రొత్త ఒడంబడిక సమాప్తమవుతుంది.

మొదటిదిగా, క్రొత్త ఒడంబడికకు ప్రారంభోత్సవం గావింపబడింది ఎందుకనగా క్రీస్తు తన ఇహలోక పరిచర్యను పూర్తిచేశాడు. ఒడంబడిక ఆయన నుండి కోరుచుండిన విషయాలన్నిటిలోను క్రీస్తు నమ్మకమైనవాడై యుండెను. ఆయన పుట్టినప్పటి నుండి కూడా తన పరలోకపు తండ్రి యెడల ఎన్నడును అవిధేయతను ప్రదర్శింపలేదు. ఇంత కంటె ఎక్కువగా, ప్రజల పాపములకు బలియాగముగా క్రీస్తు సిలువ మీద మరణించాడు గనుక, ఆయనయందలి రక్షణార్థమైన విశ్వాసముగల వారందరికి ఆయన నీతి ఆపాదింపబడుచున్నది. క్రీస్తు ఒక్కమారే చేసిన బలియాగము, అది పునరావృతము కావలసిన అవసరత మరెన్నటికినీ రాకుండునంతగా పరిపూర్ణమైనదై యుండినది. ఈ విషయాన్ని హెబ్రీ పత్రిక రచయిత హెబ్రీ. 10:12-14లో ఈ క్రింది విధంగా చెప్పుతున్నాడు:

> ఈయనయైతే [క్రీస్తు] పాపములనిమిత్తమై సదాకాలము నిలుచు ఒక్క బలిని అర్పించి . . . దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెను. ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు (హెబ్రీ. 10:12-14).

ఇట్టి బలియాగమునుబట్టి, క్రొత్త నిబంధనకు ప్రారంభోత్సవం గావింపబడినది. హెబ్రీ పత్రిక రచయిత, హెబ్రీ 9:11-15లో ఈ క్రింది విధంగా చెప్పుతున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> . . . నిత్యమైన విమోచన సంపాదించి . . . [క్రీస్తు] తన స్వరక్తముతో ఒక్కసారే పరిశుద్ధస్థలములో ప్రవేశించెను. . . వాగ్దానమును పొందు నిమిత్తము ఆయన క్రొత్తనిబంధనకు మధ్యవర్తియై యున్నాడు (హెబ్రీ 9:11-15).

దేవుని ధర్మశాస్త్రమును గూర్చిన ప్రతి వివరము భద్రపరచబడునట్లును, పాపము నిమిత్తమై ఆయన తనను తాను పరిపూర్ణమైన మరియు సంపూర్ణమునైన బలియాగముగా అర్పించడానికి దేవుడు తన అద్వితీయ కుమారుని పంపిస్తూ, తద్వారా క్రొత్త నిబంధనను స్థాపించడానికి ఆయన చరిత్రలో జోక్యము చేసుకొన్నాడు. ఆయనయందు రక్షణార్థమైన విశ్వాసముగల వారందరికి ఆయన బలియాగము నిత్య క్షమాపణను కలుగజేస్తుంది. క్రీస్తు మొదటిసారి వచ్చినప్పుడు చేసిన రక్షణార్థమైన కార్యము ప్రాముఖ్యమైనదైనప్పటికిని, క్రొత్త నిబంధనకు సంబంధించిన గొప్ప రక్షణ క్రొత్త నిబంధన మధ్యవర్తిగా ఆయన కొనసాగించు కార్యముపై కూడా ఆధారపడియున్నది. తన ప్రజల పక్షాన పరలోకమందున్న తన తండ్రి సింహాసనము యెదుట క్రీస్తు ప్రతి దినము విజ్ఞాపనము చేయుచున్నాడు. మరొక పర్యాయం హెబ్రీ పత్రిక రచయిత ఈ వాస్తవాన్ని సూచించాడు. హెబ్రీ. 7:24-25లో ఈ క్రింది మాటలు వ్రాస్తున్నాడు:

> ఈయన నిరంతరము ఉన్నవాడు గనుక మార్పులేని యాజకత్వము కలిగిన వాడాయెను. ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున, విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడై యున్నాడు (హెబ్రీ 7:24-25).

క్రీస్తు మనలను పరిపాలిస్తూ మన పక్షమున విజ్ఞాపనము చేయుచున్నందు వలన, మనము ఆయనయందు రక్షణార్థమైన విశ్వాసముగల వారందరిని ఆయన మనమిప్పుడు ఎదుర్కొనుచున్న పరీక్షలు మరియు కష్టాల గుండా బయటకు తెచ్చుననే ధైర్యంగలవారమై యుండవచ్చు.

చివరిగా, క్రీస్తు మన పాప ఋణమును చెల్లించి, మన పక్షాన విజ్ఞాపనము చేయుచున్నాడు గనుక మనము, ఒకానొక దినాన ఆయన తిరిగి వచ్చి, క్రొత్త నిబంధన వాగ్దానములను నెరవేర్చుననే ధైర్యముగలవారమై యుండవచ్చు. హెబ్రీ పత్రిక రచయిత, హెబ్రీ 9:28లో దీనిని ఈ క్రింది మాటలలో చెబుతున్నాడు:

> ఆలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపములేకుండ రెండవసారి ప్రత్యక్షమగును (హెబ్రీ 9:28).

ఆ దినము వచ్చినప్పుడు, క్రీస్తునందు విశ్వసించిన ప్రతి ఒక్కరు సంపూర్ణ పరిశుద్ధతను మరియు క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమికి సంబంధించిన దేవుని నిత్య రాజ్యములోని నిత్యజీవ వరమును పొందెదరు. కాబట్టి బైబిలులోని ఒడంబడికలను గూర్చి మనము చదువునప్పుడు ప్రతి ఒక్క ఒడంబడిక కాలమును గూర్చిన విలక్షణమైన ఉద్ఘాటింపులను జ్ఞాపకముంచుకోడానికి మనము జ్ఞానవంతులమై యుండుటకు తగు జాగ్రత్త వహిస్తున్నాము. కాని ఈ విలక్షణమైన ఉద్ఘాటింపుల కంటె దేవునితో కూడా గడిపిన జీవితము యొక్క విశేషత మరి ఎక్కువగా ఉండినదనే విషయాన్ని కూడా మనము మనస్సులో

ఉంచుకోవాలి. దేవునితో చేసుకొనబడిన ఒడంబడిక జీవితంలోని ప్రతి దశలో ఒడంబడిక పరిణామశీలకముల పూర్తి స్థాయి కలిగియుండినది.

దేవునితో నుండు నిబంధన జీవితం దైవసంబంధమైన ఔదార్యము, మానవ స్వామిభక్తి, మరియు తత్పరిణామముల మూడింతలైన పరిణామశీలకములను ఎల్లప్పుడు సూచిస్తుందని మనము తెలుసుకొన్నాము గనుక, ఇక చివరి అంశాన్ని చూద్దాము: నిబంధనల ప్రజలు.

## నిబంధనల ప్రజలు

దేవుని నిబంధనల ప్రజలు ఎవరై యుండిరి? దైవసంబంధమైన నిబంధనలలో ఎవరు చేర్చబడి యుండిరి, ఎవరు మినహాయింపబడి యుండిరి? వెవ్వేరై యుండిన ఈ ప్రజల దేవుని నిబంధనల పరిణామశీలకములతో ఎలా సంబంధంగలవారై యుండిరి? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి మనము రెండు విషయాలను చర్చించుదాము; మొదటిదిగా, మానవాళిలో విభాగములను మనము అన్వేషిద్దాము; రెండవదిగా, మానవాళిలో వెవ్వేరుగా నున్న ఈ విభాగములు, ఒడంబడిక పరిణామశీలకములకు ఎలా అన్వయింపబడుతున్నాయో మనము చూద్దాము. మొదట దేవుని ఒడంబడికలకు సంబంధించినంత వరకు మానవ జాతి విభజింపబడిన విధానములను చూద్దాము.

### మానవజాతిలోని విభాగములు

దురదృష్టవశాత్తు, నిబంధన ప్రజలను గూర్చి అత్యధిక గందరగోళము తలెత్తుతున్న రోజులలో మనము జీవిస్తున్నాము. సర్వాసాధారణంగా, లోకంలో రెండు రకములైన ప్రజలున్నారని ఇవాంజెలికల్ క్రైస్తవులు తలస్తుంటారు: విశ్వాసులు మరియు అవిశ్వాసులు; రక్షింపబడినవారు మరియు రక్షింపబడనివారు. ప్రాథమికమైన ఈ వర్గములతో తప్పేమీ లేదు; బైబిలే ఈ విధంగా అనేక పర్యాయాలు తెలియజేయుచున్నది. కాని సమస్యలు తలెత్తుచున్నవి ఎందుకనగా అనేక మంది ఇవాంజెలికల్ క్రైస్తవులు, విశ్వాసులను దేవునితో నిబంధనగలవారితోను, అవిశ్వాసులను దేవుని నిబంధనలకు వెలుపట ఉన్నవారితోను సమానులుగాను ఎంచుచుందురు. ఈ ప్రకారమైన ఆలోచన ధోరణిలో, రెండు రకములైన ప్రజలు మాత్రమే ఉన్నారు — రక్షింపబడిన ప్రతి ఒక్కడు దేవునితో గల నిబంధన సంబంధంలోను, రక్షింపబడని ప్రతి ఒక్కడు నిబంధనకు వెలుపటను ఉన్నాడు.

కాని దైవసంబంధమైన నిబంధనల ప్రజలను మనము మరి ఎక్కువ జాగ్రత్తగా చూచినట్లయితే, ఈ రెండింతల విభజన మానవ జాతిని తగినంతగా వర్ణించడం లేదనేది త్వరలోనే తేటతెల్లమవుతున్నది. మానవ జాతి విభాగములును గూర్చి ఆలోచించునట్లు మరి ఎక్కువగా సమంజసమైనదైయుండు మార్గము కోసం, మనము రెండు విషయాలను పరిశీలించుదాము: మొదటిది, దైవసంబంధమైన నిబంధనల లోపల జరిగిన ప్రజల విభజన, మరియు రెండవదిగా, దైవసంబంధమైన నిబంధనలలో చేర్చబడిన వారికిని, మినహాయింపబడిన వారికిని మధ్య జరిగిన విభజన.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## నిబంధనల లోపల

మొట్టమొదటిగా, బైబిలులోని ప్రతి నిబంధన లోపల ఒక ముఖ్యమైన విభజన కనబడుతున్నదనే విషయాన్ని గమనించడం ముఖ్యం. పాత నిబంధనలోని ప్రతి ఒడంబడికలో విశ్వాసులు మరియు అవిశ్వాసులు కలుపబడి యుండిరి. ఆదాము మరియు నోవహుతో చేయబడిన నిబంధనల విషయంలో ఈ సంగతిని గమనించడం అంత కష్టం కాదు. అవి ఖచ్చితంగా సార్వత్రికమైన నిబంధనలు అని పిలువబడినవి ఎందుకనగా సమస్త జనులు, వారు విశ్వాసులైనా లేక అవిశ్వాసులైనా, ఈ నిబంధనల మూలాన దేవునితో అంటుకట్టబడినవారై యున్నారు. ఆదాముతో చేయబడిన నిబంధనలో స్థాపింపబడిన మూలాధారమైన సూత్రములు రక్షణార్థమైన విశ్వాసం గలవారికిని, అట్టి విశ్వాసం లేనివారికిని వర్తిస్తున్నాయి. నోవహుతో చేయబడిన నిబంధనలో గల ప్రకృతిలోని సుస్థిరతకు సంబంధించిన వాగ్దానము విశ్వాసులకును, అవిశ్వాసులకును వర్తిస్తుంది. కాబట్టి ప్రాచీన చరిత్ర కాలములో, లోకంలో ఈ రెండు రకములైన ప్రజలుండిరి: దేవునితో గల నిబంధనకు సంబంధించిన నిజమైన విశ్వాసులు, మరియు అవిశ్వాసులు.

అబ్రాహాము, మోషే మరియు దావీదుతో చేయబడిన జాతీయ నిబంధనల విషయంలో ఇదే విధమైన పరిస్థితి నెలకొని యుండినది. ఈ నిబంధనలలో ప్రతి ఒక్కటి విశ్వాసులు మరియు అవిశ్వాసులుగలదై యుండినది. పాత నిబంధన స్పష్టం చేస్తున్నట్టు, శతాబ్దములయందంతటను ఇశ్రాయేలీయులలోని అధికశాతం ప్రజలు, దేవునితో నిబంధన సంబంధంగలవారై యుండినప్పటికిని వారు అవిశ్వాసులై యుండిరని రుజువు చేసుకొన్నారు. దేవుని నిబంధన ప్రజలుగా ఆ దేశమందంతటను, కొందరు మాత్రమే యథార్థంగా విశ్వసించి వారి పాపముల నుండి శాశ్వతంగా రక్షింపబడ్డారు. కాబట్టి, జాతీయ ఇశ్రాయేలును గూర్చిన నిబంధనలలో విశ్వాసులుండిరి మరియు అవిశ్వాసులు కూడా ఉండిరి. ఈ విధంగా, ఇశ్రాయేలీయులతో చేయబడిన జాతీయ నిబంధనలకు సంబంధించిన ప్రజలు, చాలా వరకు ఆదాము మరియు నోవహుతో చేయబడిన సార్వత్రిక నిబంధనలకు సంబంధించిన ప్రజల వలె అగుపించారు.

క్రొత్త నిబంధనతో పోల్చుకుంటే నిబంధన ప్రజలను గూర్చి మనము యోచించినప్పుడు, మరొక చిక్కు తలెత్తుచున్నది. ఎప్పుడో ఒకప్పుడు, క్రొత్త నిబంధన లోపల చేరియున్న ప్రతి ఒక్కరు యథార్థమైన విశ్వాసులై యుందురనేది, క్రొత్త నిబంధనను గూర్చిన వాగ్దానమై యుండినది. యిర్మీయా 31:34లో, ఈ వాస్తవాన్ని యిర్మీయా నొక్కివక్కాణిస్తున్న విధానాన్ని ఈ క్రింది మాటలలో గమనించండి:

> నేను వారికి దేవుడనై యుందును వారు నాకు జనులగుదురు; వారు మరి ఎన్నడును యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకుగాని ఉపదేశము చేయరు. నేను వారి దోషములను క్షమించి వారి పాపములను ఇక నెన్నడును జ్ఞాపకము చేసికొనను (యిర్మీయా 31:34).

దేవుని ప్రజలు, ఎటువంటి మినహాయింపైనను లేకుండా ప్రతి ఒక్కరు దేవుని ఎరిగినవారై, తమ పాపముల నుండి సంపూర్తిగా విమోచింపబడుదురనేది క్రొత్త నిబంధన నిరీక్షణయై యుండినది.

కాని ఇది క్రొత్త నిబంధన యొక్క దైవవిధియై యుండగా, క్రొత్త నిబంధనలోని దేవుని రాజ్యము మూడు దశలలో నెరవేరుతున్నదని మనము మరొక పర్యాయం జ్ఞాపకం చేసుకొనవలెను. క్రీస్తు యొక్క

మొదటి రాకడలో దానికి ప్రారంభోత్సవముజరిగింది, ఈనాడు అది సంఘములో కొనసాగుచున్నది, మహిమలో క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు అది దాని చరమదశకు చేరుకొంటుంది. అనగా, క్రీస్తు మొదటిసారి ఈ లోకమునకు వచ్చినప్పుడు క్రొత్త ఒడంబడిక యొక్క నిరీక్షణలు ఆకస్మాత్తుగా లేక పూర్తిగా సంభవింపలేదని మరొక మాటలో చెప్పుకొనవచ్చు.

తత్ఫలితంగా, సంపూర్ణ రక్షణను తేడానికి క్రీస్తు తిరిగి వచ్చు పర్యంతం, క్రొత్త ఒడంబడికలో విశ్వాసులుంటారు మరియు అవిశ్వాసులుంటారు. ఒక ప్రక్క, క్రొత్త ఒడంబడిక ప్రకారమైన ప్రజలలో క్రీస్తునందలి రక్షణార్థమైన విశ్వాసమును చేసికొనిన స్త్రీపురుషులుంటారు. యూదులైనా లేదా అన్యజనులైనా, వారు క్రీస్తు రక్తంచేత కొనబడి విశ్వాసమునుబట్టి నిత్యముగా నీతిమంతులుగా తీర్చబడిన యథార్థమైన విశ్వాసులై యున్నారు. మరొక ప్రక్క క్రొత్త ఒడంబడిక ప్రకారమైన ప్రజలలో, వారు యథార్థమైన విశ్వాసులుకారు, కాని వారిలో రక్షణార్థమైన విశ్వాసం లేకపోయినప్పటికిని క్రొత్త ఒడంబడిక సంబంధమైన దీవెనలను ఎంతో కొంత మేరకు అనుభవించిన యూదులుంటారు, అన్యజనులు కూడా ఉంటారు.

సంఘములోని అవిశ్వాసులను గూర్చి అపొస్తలుడైన యోహాను, 1 యోహాను 2:19లో మాటలాడుతున్న విధానాన్ని గమనించండి:

> వారు మనలోనుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారు. వారు మన సంబంధులైతే మనతో కూడ నిలిచియుందురు; అయితే వారందరు మన సంబంధులు కారని ప్రత్యక్ష పరచబడునట్లు వారు బయలువెళ్లిరి (1 యోహాను 2:19).

అపొస్తలుడు ఇచ్చట క్రైస్తవ విశ్వాసమును విడిచిపెట్టు వారిని గూర్చి వ్రాస్తున్నాడు. ఒక విధంగా, వారు "మన సంబంధులు" అని చెప్పుతున్నాడు, అనగా, వారు క్రైస్తవ సంఘములో భాగమై యుండిరి. కాని, విశ్వాసమును విడచిపెట్టుట ద్వారా, వారు "నిజముగా మన సంబంధులు కారు" అనే విషయాన్ని వారు స్పష్టం చేశారని కూడా అతడు చెబుతున్నాడు; అనగా, వారు యథార్థమైన విశ్వాసులు కారు. ఈ విషయం అతనికెలా తెలుసు? అతడు చెబుతున్నట్టు, వారు నిజముగా మన సంబంధులై యుండినట్లయితే, వారు మనతో కూడా నిలిచియుందురు. అనగా, వారు అంతము వరకు విశ్వసనీయమైనవారుగా నిలిచియుందురు.

సంఘ సభ్యుల జాబితాలలో, వారి పాపముల నుండి రక్షింపబడినవారు మరియు రక్షింపబడనివారు సహితం చేర్చబడియున్నారనే విషయం మనకందరికి తెలిసిందే. క్రొత్త ఒడంబడికలకు సంబంధించినవారిగా లెక్కింపబడుతున్న ప్రతి ఒక్కరు నిజముగా రక్షింపబడినవారని ఏ ఒక్కరైనను స్వాధికారపూర్వకంగా చెప్పడం లేదు. ఈ తారతమ్యమును మనము ఎల్లప్పుడు పసిగట్టలేకపోయినప్పటికిని, క్రీస్తు తిరిగి వచ్చు పర్యంతం, సంఘము, క్రొత్త ఒడంబడికకు సంబంధించిన సమాజంలో, యథార్థమైన విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా ఉంటారని పాత నిబంధన స్పష్టంగా బోధిస్తున్నది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## కలుపుకొనబడిన మరియు మినహాయింపబడిన

రెండవ స్థానంలో, కొన్ని ఒడంబడికలలో కలుపుకొనబడినవారికిని, మినహాయింపబడినవారికిని మధ్య మానవులలో నున్న ముఖ్యమైన ఒక విభజనను కూడా మనము గుర్తించాల్సి ఉన్నది. ఆదాము మరియు నోవహుతో చేయబడిన సార్వత్రిక ఒడంబడికలలో ప్రతి ఒక్కరు కలుపబడి యున్నారని మనమిప్పుడు అర్థం చేసుకొంటున్నాము; ఈ ఒడంబడికల మూలములు మరియు ఈ ఒడంబడికలలో స్థాపింపబడియున్న స్వాభావిక సుస్థిరత నుండి ఏ ఒక్కరైనను మినహాయింపబడలేదు. కాని దేవుడు ఇశ్రాయేలును తన ప్రత్యేకమైన ప్రజలుగా ఏర్పరచుకొనగానే మానవజాతి పరిస్థితి మారిపోయింది.

ఇశ్రాయేలు ప్రజలు దేవుని నిబంధన ప్రజలుగా ఎంపిక చేసుకొనబడటంతో, ఒక చిక్కు తలెత్తినది. అబ్రాహాము, మోషే మరియు దావీదుతో చేయబడిన ఒడంబడికలలో విశ్వాసులు మరియు అవిశ్వాసులు కలిసియుండిరనే విషయాన్ని మనము ఇదివరకే తెలుసుకొన్నాము. కాని ఈ ఒడంబడికలు ప్రత్యేకించుకొనబడిన ఒక ప్రజాగుంపుతో, ఇశ్రాయేలీయులు మరియు ఇశ్రాయేలులోనికి దత్తతు చేసుకొనబడిన కొద్దిమంది అన్యజనులతో చేయబడినవి. అనగా, సర్వసాధారణంగా, అన్య జనాంగములు ఈ ఒడంబడికలలో నుండి మినహాయింపబడినవని దీని అర్థం. ఖచ్చితంగా చెప్పుకోవాలంటే, అన్యజనులను కలుపుకొని, సమస్త జనులు సార్వత్రిక ఒడంబడికలకు సంబంధించిన ప్రజలైయున్నారు, కాని అన్యజనులు ఇశ్రాయేలుతో చేయబడిన ప్రత్యేకమైన జాతీయ ఒడంబడికలకు సంబంధించిన ప్రజలై యుండలేదు. ఎఫెస్సు పట్టణంలోని అన్యజనులు క్రీస్తునంగీకరింపక మునుపు వారిని పౌలు వర్ణిస్తున్న తీరును గమనించండి. ఎఫెసీ. 2:12లో పౌలు ఈ క్రింది విధంగా వ్రాస్తున్నాడు:

> **ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోక మందు దేవుడులేనివారునైయుండి, క్రీస్తుకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి (ఎఫెసీ. 2:12).**

ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనలకు వెలుపల ఉండిన ప్రజలు, దేవుడు మరియు నిరీక్షణ లేనివారునై యుండిరి. కాబట్టి, మనము జాతీయ నిబంధనలకు వచ్చేసరికి, లోకంలో వాస్తవానికి మూడు రకములైన ప్రజలున్నారు: దేవుడు ఇశ్రాయేలుతో చేసిన నిబంధనలో యథార్థమైన విశ్వాసులై యుండినవారు, మరియు అదే నిబంధనలో అవిశ్వాసులై యుండినవారు, మరియు అదే నిబంధనకు వెలుపట ఉండినవారు.

అదే మూడింతల పరిస్థితి క్రొత్త ఒడంబడికకు కూడా వర్తిస్తుంది. మనమింతకు మునుపు తెలిసికొనినట్టుగా క్రీస్తు మహిమలో తిరిగి వచ్చు పర్యంతము క్రొత్త ఒడంబడికలో విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా చేరియుందురు. కాని క్రొత్త ఒడంబడికలో నున్న ఈ రెండు రకములైనవారితో కూడా, మనము మూడవ వర్గమును కలపాల్సి ఉంటుంది: సువార్తను తృణీకరించు స్త్రీ పురుషులు; వారు క్రైస్తవులని ఒప్పుకొననివారు; సంఘములో సభ్యులు కానివారు. వీరు క్రొత్త ఒడంబడికలో నుండి వెలివేయబడినారు. జాతీయ ఇశ్రాయేలు యొక్క పాత నిబంధన కాలములో నిబంధనకు వెలుపట ఉండినవారు ప్రాథమికంగా అన్యజనులై యుండగా, ఇప్పుడు క్రీస్తు ఏతెంచెను గనుక, క్రొత్త నిబంధనకు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వెలుపట ఉండినవారిలో క్రీస్తునందు లేదా ఆయన సంఘమునందు సభ్యులుకాని యూదులు మరియు అన్యజనులు చేరియున్నారు.

కాబట్టి లేఖనములు, దైవసంబంధమైన నిబంధనలకు సంబంధించినంత వరకు మానవ జాతిని నానా విధములుగా విభాగించుచున్నవనే విషయాన్ని మనము గమనిస్తున్నాము. సార్వత్రిక నిబంధనలలో సమస్త జనులు, విశ్వాసులు మరియు అవిశ్వాసులు కూడా చేరియుండిరి. జాతీయ నిబంధనలు అన్యజనులలోని అధిక శాతమును మినహాయించినవి, కాని విశ్వాసులను మరియు అవిశ్వాసులను కూడా కలుపుకొన్నది. క్రీస్తు మహిమలో తిరిగి వచ్చి తన సంఘమును శుద్ధిచేయునంత వరకు, క్రొత్త నిబంధన, క్రైస్తవ విశ్వాసంలో పాలులేని యూదులను మరియు అన్యజనులను మినహాయిస్తుంది, కాని విశ్వాసులు మరియు అవిశ్వాసులైయున్న యూదులను మరియు అన్యజనులను కూడా కలుపుకొంటుంది.

దేవుని నిబంధనలకు సంబంధించినంత వరకు మానవజాతి ఆ యా గుంపులుగా ఎలా విభజింపబడిందో మనము తెలుసుకొన్నాము గనుక, మనమిప్పుడు మరొక విషయాన్ని చూద్దాము: నిబంధనల పరిణామశీలకములు — దైవసంబంధమైన ఔదార్యము, మానవ స్వామిభక్తి మరియు, ప్రదర్శింపబడు స్వామిభక్తికిని, స్వామిద్రోహము వలన కలుగు పర్యవసానములు — ఆ యా గుంపులకు ఎలా వర్తించాయి?

## పరిణామశీలకముల అన్వయము

పాత నిబంధన యొక్క ఆదిమ అర్థమును గ్రహిస్తూ దానిని ఎలా అన్వయించుకోవాలో అని ఆశిస్తూ మనము దానిని చదువునప్పుడు, పాత నిబంధనను మన కంటె ముందుగా చదివిన పాత నిబంధన ఇశ్రాయేలీయులు మరియు దానిని ఈ రోజులలో చదువుతున్న క్రైస్తవులమైన మనము, అదే విధమైన మూడింతల మానవ జాతి విభజనను అనగా, నిబంధనకు వెలుపల ఉన్నవారు, నిబంధనలో నున్న అవిశ్వాసులు, మరియు నిబంధనలో ఉన్న విశ్వాసులను ఎదుర్కొనుచున్నామనే విషయం జ్ఞాపకముంచుకొనడం ముఖ్యం.

అనగా, పాత నిబంధన ఇశ్రాయేలీయుల కాలములో జీవించుచుండిన ప్రజలకు నిబంధన పరిణామశీలకములు అన్వయింపబడిన విధానమును అర్థంచేసుకొంటూ, ఆదిమ అర్థంతో కూడిన ఆ పరిమాణములతో ఈ రోజులలోని పరిస్థితులలో సంబంధం ఏర్పరచాలని మనము నిరీక్షించినట్లయితే, మనము ఎల్లప్పుడు మూడు రకములైన ఈ ప్రజల దృష్ట్యా ఆలోచించాల్సి ఉంటుందనేది దీని అర్థమైయున్నది. మొదటిదిగా, ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనల నుండి మినహాయింపబడిన అవిశ్వాసులను గూర్చి మరియు, క్రొత్త నిబంధన నుండి మినహాయింపబడిన అవిశ్వాసులను గూర్చి మనము యోచించాలి. రెండవదిగా, ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనలలో చేర్చబడిన అవిశ్వాసులను గూర్చి మరియు, క్రొత్త నిబంధనలో చేర్చబడిన అవిశ్వాసులను గూర్చి మనము యోచించాలి. మూడవదిగా, ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనలలో చేర్చబడిన విశ్వాసులను గూర్చి మరియు, క్రొత్త నిబంధనలో చేర్చబడిన విశ్వాసులను గూర్చి మనము యోచించాలి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

నిబంధనల పరిణామశీలకములు ఇశ్రాయేలుతో చేయబడిన మరియు క్రొత్త నిబంధనలో నుండి మినహాయింపబడిన అవిశ్వాసులకు అన్వయించు విధానమును మొదట చూద్దాము.

### అవిశ్వాసులు మినహాయింపబడుట

వాస్తవానికి ఈ అవిశ్వాసులు నశించిన ప్రజల వలె జీవించుచున్నప్పటికిని ఆదాము మరియు నోవహుతో చేయబడిన సార్వత్రిక నిబంధనలలో వారు పాల్గొనుచున్నారు; ఈ నిబంధనలకు సంబంధించిన మూడు పరిణామశీలకముల చేత వారి జీవితములు ప్రభావితం చేయబడుచున్నవి. మొట్టమొదటిగా, సమస్త ప్రజల పట్ల ప్రదర్శింపబడిన కనికరము ద్వారా అవిశ్వాసులందరు దేవుని దయను అనుభవిస్తారు. మత్తయి 5:45లో యేసు ఇలా సెలవిస్తున్నాడు:

> ఆయన చెడ్డవారిమీదను మంచివారిమీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతి మంతులమీదను వర్షము కురిపించుచున్నాడు (మత్తయి 5:45).

మనము ఈ ఆశీర్వాదములను “సాధారణ కృప” అని పిలుస్తుంటాము ఎందుకనగా అవి రక్షణార్థమైన కనికరములు కావు, కాని సమస్త మానవుల పట్ల చూపింపబడిన కృపయైయున్నది.

రెండవ స్థానంలో, జాతీయ మరియు క్రొత్త నిబంధనలకు వెలుపల నున్న అవిశ్వాసులు సహితం వారి సృష్టికర్త యెడల స్వామిభక్తిగలవారై యుండుట వారి విధియైయున్నది. మినహాయింపైన నిబంధనలకు వెలుపల నున్న అనేక మంది అవిశ్వాసులు ఇశ్రాయేలునకు మరియు సంఘమునకియ్యబడిన ప్రత్యేక ప్రత్యక్షీకరణము గూర్చి కనీసం కొంత జ్ఞానమైనా కలిగియున్నారు, గనుక ఈ జ్ఞానము వారిని స్వామిభక్తిగల విశ్వాసబద్ధులనుగా చేయుచున్నది. కాని దీనిని మించి, పాత నిబంధన లేక క్రొత్త నిబంధన బోధించు ఏ బోధ గూర్చియైనను నిర్దిష్టమైన ఏ జ్ఞానమైనను లేనివారు సాధారణ లేదా స్వాభావికమైన ప్రత్యక్షీకరణము ద్వారా ప్రాప్తించునది, మరియు వారు దేవుని సేవింపవలసినవారై యున్నరను వారి కర్తవ్యములను గూర్చిన మౌలిక అవగాహనను కలిగియున్నారు. పౌలు ఈ విషయాన్ని రోమా 1:20లో ఈ క్రింది విధంగా చెబుతున్నాడు:

> ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు (రోమా 1:20).

కాబట్టి, ఇశ్రాయేలుతో చేయబడిన నిబంధనలు మరియు క్రొత్త నిబంధనకు వెలుపల అవిశ్వాసులు సహితం వారి సృష్టికర్తను ఆరాధిస్తూ ఆయనను సేవించవలెనను మౌలిక కర్తవ్యముగలవారై యున్నారు.

మూడవస్థానంలో, జాతీయ నిబంధనలు మరియు క్రొత్త నిబంధనకు వెలుపల నున్న అవిశ్వాసులు వారు చేపట్టిన చర్యల ప్రకారమైన పర్యవసానములను అనుభవిస్తారు. అప్పుడప్పుడు, అవిశ్వాసులు ఆయన సత్యమునునుసరిస్తూ జీవించినప్పుడు దేవుడు వారికి తాత్కాలిక ఆశీర్వాదములను అనుగ్రహిస్తుంటాడు. ఇటువంటి అవిశ్వాసుల మధ్యయైనను, వివేకముతో కూడిన జీవితము లాభములను సమకూర్చుతుంది. ఇతర సమయాలలో, అతిదుష్టమైన వారి తిరుగుబాటు పట్ల

దేవుడు తాత్కాలిక శాపములతో ప్రతిస్పందిస్తాడు. నిబంధనకు వెలుపల నున్న వారు ఇటువంటి మిశ్రితమైన అనుభవాలను అనుభవించినప్పటికిని, క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, ఈ అవిశ్వాసులు దేవుని నుండి ఏ ఆశీర్వాదమునైనను పొందరు. వారు నిత్య తీర్పును మాత్రమే అనుభవిస్తారు. ఈ విధానములలో, ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనలకు వెలుపల నున్న అవిశ్వాసులు, మరియు క్రొత్త నిబంధన నుండి మినహాయింపబడిన అవిశ్వాసులు సార్వత్రిక నిబంధనల పరిణామశీలకములను ఈనాడు అనుభవిస్తారు.

## అవిశ్వాసులు కలుపుకొనబడుట

మనము యోచిస్తున్న మానవజాతిలోని రెండవ వర్గము, ఇశ్రాయేలుతో చేయబడిన జాతీయ నిబంధనలు మరియు క్రొత్త నిబంధన లోపల ఉన్న అవిశ్వాసుల వర్గమైయున్నది. దైవసంబంధమైన నిబంధనల పరిణామశీలకములు వీరికి ఎలా వర్తిస్తాయి? మొట్టమొదటిగా, దేవుడు ఈ నిబంధనలకు వెలుపల నున్న వారి కంటె, ఈ ప్రజల పట్లనే ఎంతో ఎక్కువ దయను మరియు కనికరమును చూపించాడు. నిజమే, వారికి రక్షణార్థమైన కృప చూపింపబడలేదు ఎందుకనగా వారు యథార్థమైన విశ్వాసులు కారు. అట్లయినను, క్రొత్త నిబంధన సంఘములో భాగమై యుండుట వలన గొప్ప సానుకూలతలు ఇప్పుడున్న విధంగానే, ఇశ్రాయేలుతో భాగమై యుండుట వలన పాత నిబంధనలో యింకా ఎక్కువైన సానుకూలములుండినవి. అవిశ్వాసులై యుండిన ఇశ్రాయేలీయులకు సహితం కలిగిన మేలులను వర్ణిస్తూ, దేవుని ప్రత్యేక నిబంధనలలో పాల్గొనుట వలన ఏర్పడిన సానుకూలతలను గూర్చి అపొస్తలుడైన పౌలు మననం చేశాడు. రోమా 9:4లో పౌలు ఈ క్రింది విధంగా వ్రాస్తున్నాడు:

> వీరు ఇశ్రాయేలీయులు; దత్తపుత్రత్వమును మహిమయు నిబంధనలును ధర్మశాస్త్ర ప్రధానమును అర్చనాచారాదులును వాగ్దానములును వీరివి (రోమా 9:4).

ఈ నిబంధనలకు వెలుపల నున్న అవిశ్వాసుల పట్ల ఆయన ప్రదర్శించుదాని కంటె, దేవుడు ఇశ్రాయేలుతో చేసిన నిబంధనలలోను, క్రొత్త నిబంధనలోను నున్న అవిశ్వాసుల పట్ల అతి గొప్ప కనికరమును చూపిస్తాడు.

పాత నిబంధనలో, అవిశ్వాసులై యుండిన యూదులు ఐగుప్తు దేశంలో నుండి విమోచింపబడ్డారు. వారు దేవుని కృపాసహితమైనదై యుండిన ధర్మశాస్త్రమును సీనాయి కొండపై పొందారు. వారు వాగ్దాన దేశాన్ని జయించారు. వారు రాజైన దావీదు మరియు అతని కుమారుల ఏలుబడుల చేత దీవింపబడ్డారు. అదే విధంగా, క్రొత్త నిబంధన సంఘములోని అవిశ్వాసులకు యథార్థమైన విశ్వాసుల చేత పరిచారము చేయబడుతున్నది; బోధింపబడుచుండు దేవుని వాక్యమును వారు వినుచుందురు; వారు పరిశుద్ధాత్మ కార్యములో పాలుపంచుకొందురు. ఈ విధంగాను మరియు ఇతర విధానాలలోను, ప్రత్యేకమైన నిబంధన సమాజములోని అవిశ్వాసులపట్ల దేవుడు తన గొప్ప దయను చూపించాడు.

రెండవ స్థానంలో, నిబంధన లోపల ఉండుట ద్వారా ఈ మేలులను పొందుటతో పాటు, జాతీయ నిబంధనలలోని మరియు క్రొత్త నిబంధనలోని అవిశ్వాసులు హెచ్చైన స్వామిభక్తిని ప్రదర్శింపవలసినవారై యున్నారు. ఈ నిబంధనల నుండి మినహాయింపబడిన అవిశ్వాసుల కంటె, దేవుని చిత్తమును గూర్చిన

అతి గొప్ప జ్ఞానమును వారే పొందారు; కాబట్టి, వారు మరి ఎక్కువ విధేయతను ప్రదర్శిస్తూ, మరి ఎక్కువగా ఆయనను సేవించవలసినవారై యున్నారు. లూకా 12:48లో యేసు ఇలా సెలవిస్తున్నాడు:

> ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు (లూకా 12:48).

దేవుని వాక్యములోని సత్యములను వినువారు, ఆయన మార్గములను ఎరిగినవారు, ఆయన యెడల స్వామిభక్తిగలవారై యుండుటకు బాధ్యులైయున్నారు.

మూడవ స్థానంలో, జాతీయ నిబంధనలు మరియు క్రొత్త నిబంధనలో నున్న అవిశ్వాసులు, వారు ప్రదర్శించు రాజభక్తి మరియు రాజద్రోహమునకు తగిన పర్యవసానములను సహితం అనుభవిస్తారు. మరొక ప్రక్క వారు ఈ జీవితంలో హెచ్చైన దీవెనలను మరియు శాపములను అనుభవిస్తారు, అవి అనేక విధములైన తాత్కాలిక దీవెనలు మరియు శాపములైయుండును. అయితే మరొక ప్రక్క క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, దేవునితోగల నిబంధనలో నున్న అవిశ్వాసులకు ఒకే ఒక్క ఆశ అందుబాటులో ఉంటుంది: నిత్య శాపము, నిత్య తీర్పు. క్రీస్తునందున్న దేవుని వాగ్దానములను వారు నమ్మలేదు, గనుక వారు పాపములోనే నశించినవారుగా నిలిచియుండి నిత్య శిక్షకు గురియగుదురు.

క్రొత్త నిబంధనలో అవిశ్వాసులకు విరోధంగా వచ్చు హెచ్చైన నిత్య తీర్పును గూర్చి హెబ్రీ పత్రిక రచయిత హెచ్చరించాడు. హెబ్రీ 10:28-29లో అతడు ఈ క్రింది విధంగా వ్రాస్తున్నాడు:

> ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును? (హెబ్రీ. 10:28-29).

ఈ ప్రజలు “నిబంధన రక్తము” చేత “పరిశుద్ధపరచబడిన” ప్రజలై యున్నారనే విషయాన్ని ఇచ్చట గమనించండి. అలాగని, వీరు రక్షింపబడ్డారని అర్థం కాదు, కాని వారు ఆయనతో నిబంధనగలవారై యున్నందునుబట్టి వారు కేవలము దేవుని కొరకు ప్రత్యేకపరచుకొనబడినవారై యుండిరి. ఈ ప్రజలు, ఎంతో కొంత మేరకు ఎల్లప్పుడు చేసినట్లే, దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసినప్పుడు, వారికి ఒకే ఒక్క నిరీక్షణ ఉంటుంది, అది దేవుని నిత్య తీర్పు, ఆయన తన శత్రువుల కోసం ప్రత్యేకించి ఉంచబడిన తీర్పు. ఈ తీర్పు యింకా ఎక్కువ తీవ్రమైనదై యుంటుంది ఎందుకనగా వారికి చూపింపబడిన కనికరము ఎంతో గొప్పదై యుండినది.

కాబట్టి, జాతీయ నిబంధనలు మరియు క్రొత్త నిబంధనలో నున్న అవిశ్వాసులకు, దైవసంబంధమైన ఔదార్యమును గూర్చిన పరిణామశీలకములు, మానవులు ప్రదర్శించాల్సిన రాజభక్తి మరియు సంబంధిత పర్యవసానములు హెచ్చింపబడినవనే విషయాన్ని మనము తెలుసుకొంటున్నాము. కాని అంతిమ విశ్లేషణలో, వారు మారుమనస్సు నొందక రక్షణార్థమైన విశ్వాసమును వినియోగించుకొనక పోయినట్లయితే, ఈ అవిశ్వాసులు దేవుని నిత్య తీర్పును తప్పక అనుభవిస్తారు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## విశ్వాసులు కలుపుకొనబడుట

నిబంధన లోపల ఉన్న యథార్థమైన విశ్వాసులు, పాత నిబంధనను చదువుచుండగా మనము యోచిస్తూ ఈనాడు అన్వయించుకొనవలసిన మూడవ మానవ వర్గమైయున్నది. క్రీస్తునందలి నిత్య జీవమునకు తిరుగులేని విధంగా విధివిహితమైయున్న ఈ ప్రజలు ఆశ్చర్యజనకంగా దేవుని ప్రత్యేకమైన ప్రజలైయున్నారు. యథార్థమైన విశ్వాసులు పట్ల చూపింపబడిన దైవసంబంధమైన ఔదార్యము, పాపముల క్షమాపణ మరియు దేవునితో నిత్య సహవాసముతోపాటు, నిరపేక్షంగా అత్యంత అపారమైనదై యున్నది. రోమా. 8:1-2లో పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు. క్రీస్తుయేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాపమరణముల నియమము నుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దానిని దేవుడు చేసెను (రోమా. 8:1-2).

అదే సమయంలో, మనము దేవుని ధర్మశాస్త్రము విధించు శిక్షావిధి లేనివారమై యుండగా, దేవుడు క్రీస్తునందు మన నిమిత్తము చేసిన దానికొరకైన కృతజ్ఞతతో, రాజభక్తితో కూడిన విధేయతను ప్రదర్శించడానికి మనము పిలువబడి యున్నాము. అందుచేతనే రోమా 8:7లో పౌలు విశ్వాసులకును అవిశ్వాసులకును గల తారతమ్యమును ఈ క్రింది మాటలలో చూపిస్తున్నాడు:

> శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు (రోమా 8:7).

ఇందుకు భిన్నంగా, దేవుని ప్రేమించు మనస్సు ఆయన ధర్మశాస్త్రమునకు లోబడుతుంది. కాబట్టి రోమా. 8:12-13లో పౌలు ఈ క్రింది మాటలు చేర్చాడు:

> కాబట్టి, సహోదరులారా, . . . శారీర క్రియలను చంపిన యెడల జీవించెదరు (రోమా. 8:12-13).

అనగా, విశ్వాసులు అవిశ్వాసులకు భిన్నంగా జీవించడానికి బద్ధులైయున్నారు, అనగా రక్షణను సంపాదించుకొనుటకు కాదు, గాని దేవునిని గౌరవించడానికి వారు దేవుని ధర్మశాస్త్రమునకు లోబడవలసినవారై యున్నారని మరొక మాటలో చెప్పుకొనవచ్చు.

పాత నిబంధన ఇశ్రాయేలీయుల వలె, వారి విశ్వాసము పరీక్షింపబడి అది నిశ్చలమైనదని రుజువుచేయడానికి క్రైస్తవులు లేఖనములలోని నియమ నిబంధనలను అనివార్యంగా అనుసరించాల్సినవారై యున్నారు. పాత నిబంధనలోని యథార్థమైన విశ్వాసులు మోషే ధర్మశాస్త్రమునకు లోబడుచు, వారి విశ్వాసమును నిరూపించుకొనవలెనని వారికి పిలుపు ఇయ్యబడింది. ద్వితీ. 8:2లో మోషే ప్రజలతో ఈ క్రింది విధంగా మాటలాడుతున్నాడు:

> మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో నున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును

> అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము (ద్వితీ. 8:2).

క్రొత్త నిబంధన క్రైస్తవులు కూడా ఇదే విధమైన పరీక్షకు పిలువబడియున్నారు. 2 కొరింథీ. 13:5లో పౌలు కొరింథీయులకు ఈ క్రింది విధంగా సెలవిస్తున్నాడు:

> మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి. మీరు భ్రష్టులు కానియెడల, యేసు క్రీస్తు మీలోనున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా? (2 కొరింథీ. 13:5)

క్రీస్తు లోపము లేకుండా దేవుని విధేయుడైన కుమారుడై యుండెను గనుక మన నిత్య రక్షణ భద్రముగా పదిలపరచబడునట్లు ఆయన నీతి మనకు ఆరోపింపబడింది. కాని మనము అనుదిన జీవితములను కొనసాగించు కొలది, దేవుడు మనకనుగ్రహించిన రక్షణను మనము నిరూపించుకొనవలసినవారమై యున్నాము. ఫిలిప్పీ. 2:12లో, ఫిలిప్పీయులను పౌలు ఈ క్రింది మాటలతో ప్రోత్సహిస్తున్నాడు:

> భయముతోను వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుడి (ఫిలిప్పీ. 2:12).

మూడవ స్థానంలో, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలోని యథార్థమైన విశ్వాసులు, వారు దేవుని యెడల ప్రదర్శించిన రాజభక్తి మరియు రాజద్రోహమునకు తగిన పర్యవసానములను అనుభవిస్తారు. మరొక ప్రక్క యథార్థమైన విశ్వాసులు దేవుడనుగ్రహించు తాత్కాలిక ఆశీర్వాదములను మరియు శాపములను అనుభవిస్తారు. కనీసం, మనము దేవుని ఆత్మ అనుగ్రహించు ఆశీర్వాదములను పొందినవారమైయున్నాము, మరియు దీనికి మించి, దేవుడు తన ప్రజలకు భౌతిక ఆశీర్వాదములను తరచుగా అనుగ్రహిస్తుంటాడు. కాని ఇందుకు వ్యతిరేకమైనది కూడా వాస్తవమే. దేవుడు యథార్థవంతులైన తన బిడ్డలను క్రమశిక్షణ ద్వారా తర్ఫీదు చేస్తాడని హెబ్రీ పత్రిక రచయిత వివరిస్తున్నాడు. హెబ్రీ. 12:6లో ఈ క్రింది మాటలు వ్రాయబడియున్నవి:

> ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి, తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును (హెబ్రీ. 12:6).

ఈ మిశ్రితమైన అనుభవాలు ఈ లోకంలోను, ఈ జీవితంలోను అనుభవింపబడినప్పటికిని, అంతకుముందు నిబంధనలో నున్న అవిశ్వాసులు మరియు యథార్థమైన విశ్వాసులు మధ్య నుండు గంభీరమైన వ్యత్యాసం కనబడుతుంది. రక్షణార్థమైన విశ్వాసంగలవారికి ఒకే ఒక్క అంతిమ ఫలితమున్నది. మహిమలో క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు యథార్థమైన విశ్వాసులు దేవుడనుగ్రహించు నిత్యమైన ఆశీర్వాదములను మాత్రమే అనుభవిస్తారు. ప్రకటన 21:7లో మనము ఈ క్రింది మాటలు చదువుతాము:

**జయించువాడు వీటిని స్వతంత్రించుకొనును, నేనతనికి దేవుడనై యుందును మరియు అతడు నాకు కుమారుడై యుండును (ప్రకటన 21:7).**

ఈ పరంపరలలో మనము పాత నిబంధనను అధ్యయనము చేయుచున్న తరుణంలో, మానవజాతిని గూర్చిన ఈ మూడు విభజనలను మరియు నిబంధన పరిణామశీలకములు వారికి అన్వయించు విధానమును మనము అగత్యముగా ఎల్లప్పుడు జ్ఞాపకముంచుకొనవలెను. జాతీయ నిబంధనలు మరియు క్రొత్త నిబంధనకు వెలుపల నుండు అవిశ్వాసులకును, ఈ నిబంధనల లోపల నుండు అవిశ్వాసులకును, ఈ నిబంధనల లోపల నుండు యథార్థమైన విశ్వాసులకును మధ్య నున్న అంతరములను మనము జ్ఞాపకము చేసుకొనునప్పుడు, దానిని మొట్టమొదట చదివిన ప్రాచీన ఇశ్రాయేలీయులను గూర్చి పాత నిబంధనలోగల అంతర్భావాలను అర్థం చేసుకోడానికి మనము సన్నాహము చేయబడుదుము గనుక అది మనకు ఈనాడు అన్వయించు విధానమును తెలుసుకొనునట్లు మనము మరి ఎక్కువ ఉత్తమంగా ఆయత్తం చేయబడుదుము.

పాత నిబంధనలోని ప్రతి వాక్యభాగము దాని ఆదిమ చదువరులు, దేవుని నిబంధనలకు సంబంధించినంత వరకు వారి పరపతి ఏమైయున్నదో యోచించునట్లు వారిని హెచ్చరించినది మరియు ప్రోత్సహించినది గనుక ఈనాడు మనము కూడా ఇదే పని చేయాల్సియున్నది. ఏదైన ఒక విషయం తెలియజేసిన ప్రతిసారి, ఇశ్రాయేలు నిబంధనలకు వెలుపల ఉండిన అవిశ్వాసులు తమ్మునుతాము దేవునికి లోపరచుకొనుచు, ఆయన నిబంధనల లోనికి ప్రవేశింపవలెనని లేదా దేవుని నిత్య తీర్పును అనుభవింపవలెనని పాత నిబంధన వారికి పిలుపునిచ్చినది. ఈనాడు సహితం క్రొత్త నిబంధనకు వెలుపల నున్న వారు ఇదే పని చేయాలని పాత నిబంధన పిలుపునిచ్చుచున్నది. పాత నిబంధన, క్రీస్తునందలి దేవుని వాగ్దానములలో నున్న రక్షణార్థమైన విశ్వాసమును వారు వినియోగించుకోవాలని, లేదా, దేవునితో వారికుండిన నిబంధన సంబంధమును ఉల్లంఘించుటను బట్టి తీవ్రమైన నిత్య తీర్పును ఎదుర్కోనాల్సి ఉంటుందని, ఇశ్రాయేలు జాతీయ నిబంధనలో చేరియుండిన అవిశ్వాసులను మొదట పిలిచినది గనుక ఇప్పుడు క్రొత్త నిబంధనలో నున్న అవిశ్వాసులను కూడా పిలుచుచున్నది. దేవుడు వారి యెడల చూపిన కనికరమును జ్ఞాపకముంచుకొనవలెననియు, దేవుని ఎదుట విశ్వసనీయమైనవారుగా జీవించడం ద్వారా వారి విశ్వాసమును నిరూపించుకొనవలెననియు, ఆయన రాజ్యము దాని సమాప్తికి చేరుకొను తరుణంలో దేవుడు కలుగజేయనైయున్న క్రొత్త ఆకాశములు మరియు క్రొత్త భూమిలోను నిత్య జీవమును గూర్చిన నిరీక్షణతో కొనసాగుచుండవలెననియు, పాత నిబంధన ఇశ్రాయేలులోని విశ్వాసులకు పాత నిబంధన ఒకసారి పిలుపునిచ్చినది గనుక ఇప్పుడు క్రొత్త నిబంధనలోని విశ్వాసులకు కూడా పిలుపునిచ్చుచున్నది.

నిబంధన పరిణామశీలకములు ఈనాడు జీవించుచున్న ప్రతి రకమైన మానవునికి అన్వయించు విధానమును మనము జ్ఞాపకము చేసుకొనునప్పుడు, పాత నిబంధనను మనము మన సొంత జీవితములకు మరియు మన చుట్టుప్రక్కల నుండు వారి జీవితములకు ఏ విధంగా అన్వయించుకోవాలో మనకు స్పష్టంగా తెలుస్తుంది. ఈనాడు మనము పాత నిబంధనను చదువునప్పుడు, బైబిలులోని ప్రతి వాక్యభాగము నిబంధనకు వెలుపల నుండు అవిశ్వాసులు క్రొత్త నిబంధనలోనికి ప్రవేశించునట్లు వారికి ఎలా పిలుపునిస్తుందో అని మనము ప్రశ్నించుకోవాలి, మరియు ప్రతి వాక్యభాగము క్రొత్త నిబంధనలో నున్న అవిశ్వాసులు క్రీస్తునందలి రక్షణార్థమైన విశ్వాసము వైపుగా ముందుకు సాగివెళ్లవలెనని వారికి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఏమని పిలుపునిచ్చుచున్నదో మనలను మనము అడుగుకొనవలెను, మరియు ప్రతి వాక్యభాగము క్రొత్త నిబంధనలో నున్న యథార్థమైన విశ్వాసులు, క్రీస్తునందున్న క్రొత్త నిబంధననుబట్టి వారి విశ్వాసమును ఇతోధికంగా అభివృద్ధి చేసుకొనుచు, దాని యెడల కృతజ్ఞతతో కూడిన విశ్వసనీయతగలవారై యుండునట్లు, వారికి ఏమని పిలుపునిచ్చుచున్నదో అని మనము ప్రశ్నించుకోవాలి.

## ముగింపు

ఈ పాఠంలో మనము దైవసంబంధమైన నిబంధనలను గూర్చిన బైబిలు సంబంధమైన బోధను పరిచయం చేశాము. నిబంధన సంబంధమైన ఏర్పాట్ల ద్వారా తన రాజ్యమును దేవుడే నిర్వహిస్తుంటాడని మనము తెలుసుకొన్నాము. చరిత్రలోని దాని వెవ్వేరు దశలలో దేవుని రాజ్యము కోరుకొనుచుండిన ప్రత్యేకమైన విషయాలను, పాత నిబంధనలోని ప్రతి ఒక్క ఒడంబడిక నొక్కివక్కాణించిన విధానమును మనము చూశాము. దేవునితోగల నిబంధన సంబంధమును గూర్చిన మౌలిక పరిణామశీలకములను మనము అన్వేషించాము, మరియు ఈ పరిణామశీలకములు గతకాలంలో జీవించుచుండిన మరియు ఈనాడు జీవించుచున్న ఆ యా రకములైన ప్రజలకు అన్వయించు విధానమును మనము చూశాము.

పాత నిబంధనను గూర్చిన అధ్యయనములో మనము ముందుకు సాగు కొలది, దైవసంబంధమైన నిబంధనలకు సంబంధించిన ప్రధానాంశమును మనము తరచుగా చూస్తుంటాము. పాత నిబంధనలోని ఇశ్రాయేలు కొరకు, విశ్వాస సహితమైన జీవితమునకు సంబంధించిన వ్యవస్థలను ఈ నిబంధనలు రూపొందించాయి, గనుక ఈనాటి విశ్వాస సహితమైన జీవితమునకు సంబంధించిన వ్యవస్థలను కూడా ఈ నిబంధనలే రూపొందిస్తున్నాయి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.